నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం I ఫిబ్రవరి 2024 | 16 పేజీలు



# ఆదివాసీ చెంచుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్



16లో...

## కలుషితమవుతున్నా...

# కనిపించడంలేదా..?

**మెయిన్‌రోడ్డు పక్కనే భగీరథ పైపు లీకేజ**

**అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం**

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా...!**

**గరిడేపల్లి, ప్రభాతవార్త :** భగీరథ నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్న అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలుస్తుంది ఈసంఘటన.. కోదాడ - మిర్యాలగూడ ప్రధాన రహదారి పక్కనే గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామశివారులో కంకర మిల్లుల సమీపంలో భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ లీకేజి అయ్యింది. లీకేజి చిన్నపాటిదే.. కాని ప్రమాదం పెద్దదే... ఎందుకంటే హుజుర్‌నగర్ పట్టణంతో పాటు ఎన్నో గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే ఈపై పులైను లీకేజి అయ్యి రోడ్డు పక్కనే ఉండటంతో అందరికి కనిపిస్తుంది. కాని అధికారులకు మాత్రం కనిపించడం లేదంటే కాస్త ఆశ్చర్యమే మరి.. ఒకవేళ కనిపించినా ఏదో నామమాత్రంగా రిపేరు చేసి వదిలివేయడమంటే నిర్లక్ష్యమే కదా...! ఎందుకంటే ఈ లీకేజి వాటర్‌ను పక్కనే పొలం చేస్తున్న రైతు ఈనీటితో వ్యవసాయం చేస్తున్నాడంటే ఎంత నీరు లీకేజి అవుతుందో అర్ధమవుతుంది.



అప్పన్నపేట శివారులో జాతీయ రహదారి పక్కనే లీకైన భగీరథ

2 లో..

లీకేజి వాటర్‌ను మోటర్‌తో పొలానికి వాడుతున్న దృశ్యం

- నేటితో ముగుస్తున్నా పంచాయతీల గడువు
- నయా సర్కారుపై గంపెడు ఆశలు పెట్టుకున్న సర్పంచ్‌లు
- చెల్లించాల్సిన నిధులు రూ.59.25కోట్లు





వివరాలు 2 లో..

## ఏకగ్రీవ నజరానాలు

# ఎగవేతలేనా..?

**గుండాల, ప్రభాతవార్త :** నేటితో పంచాయతీల పాలకవర్గం గడువు ముగుస్తున్న గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన ఏకగ్రీవ నజరా స్పష్టత లేకుండా పోయింది. ఏకగ్రీవ గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎదురుచూపులే మిగిలాయి. ఇదిలా ఉంటే ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకునే ప్రతి గ్రామపంచాయతీకి ఏకగ్రీవ నజరానాలను ప్రభుత్వం ప్రకటించింది. తమ గ్రామాల పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం మంజూరు చేసే ఏకగ్రీవ నిధులతో మరింత అభివృద్ధి చేసుకోవచ్చుననే మహోన్నత లక్ష్యంతో ఎన్నికలను ప్రశాంతంగా ఎనుకున్నారు. ఐదేళ్ల గడిచిపోతున్న ఏకగ్రీవ నజరానాలకు అతి గతి లేకుండా పోవడంతో రేపటితో పదవీకాలం ముగుస్తుండడంతో సర్పంచ్‌లు ఉసురుమంటున్నారు.



2లో...

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాయానికి, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా చేసే నియంత్రికలను ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. చాలా చోట్ల రోడ్డు వెంట చేతులకు అందే ఎత్తులో ఏర్పాటు చేశారు. దీంతో పంట మార్పిడి సమయాల్లో, పశుగ్రాసం, ధాన్యం తరలించేటప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రాత్రుళ్ళు అయితే ఇంకా ఇబ్బందే నియంత్రిక చుట్టూ రక్షణ గోడ లేకపోవడం, ఎర్త్‌వైర్ ఉండకపోవడంతో పశువులు వాటికి తగిలి మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయి.

## విద్యుత్ నియంత్రికలకు

# రక్షణేది..?



- రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రిక
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయా కాలనీ వాసులు
- పట్టించుకోని అధికారులు

2వ పేజీలో...

## నేటి నుండి ఇంటర్

# ప్రాక్టికల్స్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** 2023-24 విద్యా సంవత్సరానికి గాను నేటి నుండి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఫిబ్రవరి 1 నుండి 15వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు గాను జిల్లాలో 42 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 7900 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

**జిల్లాలో 42 పరీక్షా కేంద్రాలు**

**పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం**



2 లో..

# నేటి నుండి ఇంటర్ ప్రాక్టికల్స్

మొదటి పేజీ తరువాయి

ఐదు కెజిబివిలు, 9 మోడల్ స్కూల్స్, 8 బిసి గురుకులాలు, యూడు ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలు, 8 సాంఘిక సంక్షేమ కళాశాలలు, ఒక రెసిడెన్షియల్ కళాశాల, నాలుగు మైనార్టీ కళాశాలలు, 32 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సుల్లో 5100 మంది విద్యార్థులు, ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2800 మంది చదువుకుంటున్నారు. వీరందరికీ ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గ ంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు హాల్‌టికెట్‌లను జారీ చేశారు. పరీక్షల పర్యవేక్షణకై జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులను ఫ్లయింగ్ స్క్వాడ్‌గా నియమించారు. అదే విధంగా చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్లను నియమించారు. ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే లెక్చరర్లను ప్రైవేట్ కళాశాల సెంటర్లకు డిపార్టుమెంటల్ ఆఫీసర్లుగా నియమించారు. ప్రశ్నాపత్రాలు లీకవకుండా ఇంటర్ బోర్డు పటిష్ట చర్యలు చేపట్టింది. ప్రశ్నాపత్రాలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎగ్జామినర్‌కు వచ్చే పాస్‌వర్డ్ ద్వారా నిర్ణీత టైమ్‌కు అరగంట ముందు డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. పరీక్ష పూర్తవగానే జవాబు పత్రాలను వ్యాల్యుయేషన్ చేసి వెంటనే ఆన్‌లైన్‌లో మార్కు లు నమోదు చేయనున్నారు. జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఐఈవో జానపాటి కృష్ణయ్య తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు, విద్యార్థులకు తాగు నీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలకు ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి మెటీరియల్‌ను పంపినట్లు తెలిపారు.

# మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం



**పెన్‌పహాడ్, 31జనవరి, ప్రభాతవార్త:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ పెరిక రవీందర్‌ను అనాజీపురం మత్స్య శాఖ సొసైటీ ఆధ్వర్యంలో మత్స్య కార్మికులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు నూకల సైదులు, ఉపాధ్యక్షులు మెరిగ లక్ష్మణ్, కార్యదర్శి దాసరి అంజయ్య, కోశాధికారి దాసరి మట్టయ్య, డైరెక్టర్లు పోనేబోయిన సైదులు, కర్నేల రాజు, నిమ్మకాయల సైదులు, నూకల సైదులు, కర్నేల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# కలుషితమవుతున్నా... కనిపించడంలేదా...?

మొదటి పేజీ తరువాయి

సరె చిన్నపాటి లీకేజీనే కదా ఇంత రాద్ధాంతం ఎందుకు అంటారా...ఇక్కడే పప్పులో కాలు కాదు భగీరథ నీళ్లల్లో కాలేసినట్లే...లీకేజ్ వాటర్‌తో ఒక రైతు ఏకంగా మోటర్ సహాయంతో తన పొలానికి ఈ లీకేజ్ నీటిని వాడుతున్నాడు...కాని అసలు డేంజర్ ఇక్కడే ఉంది. పొలానికి ఈనీళ్లే కాదు....యూరియా, కలుపు మందులు ఇతర విషపూరిత మందులు వాడుతుంటారు.లీకేజి అవుతున్న నీటి పక్కనే పొలం ఉంది. ఆపొలం లోని నీరు లీకేజి అవుతున్న వాటర్‌లో కలుస్తున్నాయి.ఒకవేళ పొరపాటున పైపు లీకేజి అవుతున్న రంధ్రం నుంచి పొలంలోని కలుషితమైన విషపూరితమైన నీళ్లు పైపులైన్‌లోకి పోయే అవకాశం ఉంది. ఇదే జరుగుతే పరిస్థితి ఏమిటి....ఈకలుషిత,విషపూరితమైన నీళ్లు తాగితే ఇంకేమైనా ఉందా. ఇంత జరుగుతున్నా పట్టించుకునే వారేరి...? మెయిన్‌రోడ్డుపై నుంచి భగీరథ సిబ్బంది, అధికారులు రోజు తిరుగుతూనే ఉంటారు వీరికి ఈలీకేజ్ వాటర్ కనిపించలేదా....లేక కనిపించినా పట్టించుకోవడంలేదా...అనే సందేహం ఇది చూసిన ప్రతి ఒక్కరికి కలుగకమానదు.. లీకేజ అవుతున్న ఈపైపులైన్ ప్రధాన పైపులైన్. ఈపైపులైన్‌కు మి ర్యాలగూడ మండలం అవంతిపురం గుట్ట నుంచి కృష్ణా వాటర్ ఫిల్టర్ అయ్యి అక్కడి నుంచి అదే మండలంలోని కాల్వపల్లి సమీపంలోని ఎత్తైన గుట్టపై నిర్మించిన హెడ్ టాంక్‌కు చేరుకుంటాయి. అక్కడినుంచి హుజూర్‌నగర్ శివారులోని రామస్వామి గట్టుపై నిర్మించిన టాంక్‌కు సరఫరా అవుతుంది. మధ్యలో ఉన్న అన్ని గ్రామాలకు సబ్‌లైన్ ద్వారా ఆయా గ్రామాలకోసం నిర్మించిన వాటర్ టాంక్‌లకు ఈనీరు సరఫరా అవుతుంది. ఇక అప్పన్నపేట సమీపంలో లీకేజ్ అవుతున్న ప్రాంతం నుంచి సుమారు 15గ్రామాలతో పాటు హుజూర్‌నగర్ పట్టణానికి కూడా ఈనీరు సరఫరా అవుతుంది. ఇన్ని గ్రామాలకు నీరందించే ఈపైపులైను లీకేజిపై నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ లీకేజిని పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**భగీరథ ఏఇ వివరణ :** సంబంధిత భగీరథ ఏఇ శ్రీనాథ్ ఈవిషయంపై మాట్లాడుతు అప్పన్నపేట శివారులో పైప్ లైన్ లీకేజి జరిగిన విషయం వాస్తవమేనని తెలిపారు. రెండు రోజుల్లో లీకేజి మరమత్తు చేస్తామని తెలిపారు. లీకే జి అయిన చోట పక్కనే ఉన్న ఒక రైతు గుంతను తవ్వి లీకేజి వాటర్‌ను స్టోరేజి చేసుకుంటున్నాడని తెలిపారు. స్టోరేజి వాటర్‌ను పొలానికి వాడుకుంటున్నారని, ఈవిషయం తెలిసి సంబంధిత రైతును ఇలా వాడుకోవద్దని హెచ్చరించినట్లు తెలిపారు. లీకేజి ప్రాంతాన్ని గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేడు సర్పంచులకు సన్మానం

**కట్టంగూర్, జనవరి 31,ప్రభాతవార్త :** నేటితో మండలంలోని అందరు సర్పంచుల పదవీకాలం ముగిస్తున్నందున గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కట్టంగూర్ మండలంలోని అందరు సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కట్టంగూర్ ఎంపిడిఓ పొరెండ్ల సునీత వెల్లడించారు. ఈమేరకు బుధవారం ఎంపిడిఓ ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ఐదు సంవత్సరాలపాటు ఆయా గ్రామాల్లో సేవలందించిన సర్పంచులకు గౌరవ సూచికంగా ఈకార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. కావున మండలంలోని సర్పంచులు ఈ కార్యక్రమానికి విధిగా హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు.

# బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, జనవరి 31,ప్రభాతవార్త**



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై మరణించిన కట్టంగూర్ మండలం గార్లబాయి గూడెం గ్రామానికి చెందిన పర్వతం నరసమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల చెక్కును బుధవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో మాజీ సీఎం కెసిఆర్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి,మల్లారం సర్పంచి దాసరి సంజయ్, వంగూరి సైదులు, గాదెపాక కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ నజరానాలు ఎగవేతలేనా ?

మొదటి పేజీ తరువాయి

ఇటీవల నూతనంగా ఎన్నికైన కొత్త ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుందన్న గంపెడు ఆశలు పెట్టుకుని, నిత్యం ప్రభుత్వ ప్రకటన కోసం సర్పంచ్‌లు ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఆ ఊసే లేకపోవడంతో నిరాశే మిగిలింది. మరో రోజు గడిస్తే పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసిపోనుంది. ఏకగ్రీవం చేసుకున్న పాలకవర్గాలు తమ హయాంలో కొంత పనులు చేసే అవకాశం కూడా కోల్పోయామని నారాజ్ అవుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఏకగ్రీవాల కోసం ప్రభుత్వం హడావుడి చేసినా ప్రోత్సాహక నిధులు మాత్రం అందించకపోవడంపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ప్రభుత్వం కనీసం నిధులు ఇస్తుందా లేదా అనే విషయమై కూడా స్పష్టత లేకుండానే ఐదేళ్లు గడిచిపోనున్నాయి. యాదాద్రి జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీలోని సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు, ఉప ఎన్నికలు కూడా నిర్వహించలేకపోయారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ.10లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామనే ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పల్లెల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏదో సమయంలో నిధులు విడుదల అవుతాయని ఏకగ్రీవ పంచాయతీ పాలక వర్గాలు దాదాపు ఐదేళ్ళుగా ఎదురుచూస్తూనే ఉన్నాయి. పంచాయతీల నిధులు సరిపోక నిర్వహణ వ్యయంతో సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ కానుండడంతో సర్పంచ్‌లకు కొంత ఊరట కలగనుంది. యాదాద్రి జిల్లాలో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలు 63 ఉన్నాయి. వీటికి ప్రోత్సాహక నిధులు రావాల్సి ఉంది. గతంలో ప్రోత్సాహం కింద ప్రభుత్వం రూ.10లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనికి అదనంగా ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిధుల కేటాయింపులు కొంత మేరకు ఆశాజనకంగానే ఉన్నా రూ.10లక్షల ప్రోత్సాహం కోసం ఎదురుచూడక తప్పడం లేదు. నియోజకవర్గంలో బ్రిడ్జిలు, రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటివే కాకుండా పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిలు చెల్లింపులతో పాటు స్థానిక అభివృద్ధి పనులకు మాత్రం సర్పంచ్‌లు, ఇబ్బందులు పడుతున్నారు. బిల్లుల రాకపోవడంతో సర్పంచ్‌లు ఆందోళనలకు గురువుతున్నారు.

# విద్యుత్ నియంత్రికలకు రక్షణేది...?

మొదటి పేజీ తరువాయి






చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా రెండు చోట్ల విద్యుత్ నియంత్రికలు ప్రమాదకరంగా మారాయి. గ్రామంలోని నాలుగో వార్డులో ఉయ్యాల చంద్రయ్య ఇంటి ఎదురుగా ఉన్న 11కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, మూడో వార్డులో చిట్టిపోలు రాజశేఖర్ ఇంటి సమీపంలో ఉన్న నియంత్రికలు చేతికి అందే ఎత్తులో ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఈ రోడ్డు వెంట పశువులు, వాహనదారులు, పాదాచారులు వెళ్తుంటారు. వర్షాకాలంలో అటువైపుగా వెళ్ళాలంటే భయపడుతున్నారు. నియంత్రికలకు రక్షణవలయాలు ఏర్పాటు చేయకపోవడంతో ఏవైపు నుండి ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు, వాహనదారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకముందే తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పరిశీలించి, రక్షణ చర్యలు చేపడుతాం... రవీందర్‌రెడ్డి,ట్రాన్స్‌కో ఏఈ చిట్యాల గుండ్రాంపల్లి గ్రామంలోని సర్వీస్ రోడ్డులో ఉన్న విద్యుత్ నియంత్రికలను పరిశీలించి ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం.

## రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి...

**నర్సింగ్ వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్, గుండ్రాంపల్లి**



విద్యుత్ నియంత్రికలకు చుట్టు రక్షణ వలయాలు లేకపోవడంతో వాటి పక్కనుండి వెళ్లాలంటే భయంగా ఉంది. సర్వీస్ రోడ్డును ఆనుకొని ఇండ్ల ముందు ఉండడం వలన పిల్లలు ఆడుకునే సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు కూడా విన్నవించినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

# ప్రజా సేవ చేయడం అభినందయీయం : జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి

*బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త*

ప్రజల అవసరాలను గుర్తించి వారికి సేవలందించడం అభినందనీయమని జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇస్రాయిపల్లి కుంట గ్రామంలో నెల్లుట్ల సత్తమ్మ నరసయ్యల జ్ఞాపకార్థం బీబీనగర్ నాలుగో వార్డు సభ్యులు నెల్లుట్ల ప్రశాంతి శ్రీశైలం సొంత నిధులతో ప్రయాణికుల కోసం బస్‌స్టాండ్ షెడ్‌ను నిర్మించగా సర ్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస ్‌తో కలిసి జెడ్పీటిసి గోళి ప్రణిత బుధవారం ప్రారంభించారు. ప్రాంగణంలో ప్రయాణికులకు బేంచీలు, మంచినీటి వసతి కోసం మూడు మినీ ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టడం ఎంతో అభినంద నీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఉత్సాహవంతులు మరెన్నో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, వార్డు సభ్యులు నెల్లుట్ల ప్రశాంతి



శ్రీశైలం, పొట్ట ఆంజ నేయులు, మంగ లతా లింగేష్, నర్రోళ్ల రాజు, నెల్లుట్ల సుధాకర్, సత్తయ్య, పేరబోయిన బస్వయ్య, లక్ష్మయ్య, బాలనర్సింహ, భాస్కర్, గణేష్, రాజు, బస్వయ్య, శ్రీశైలం, సుధాకర్, రాజు, రాజకుమార్, బస్వయ్య, ఇందిరా, లక్ష్మయ్య, సావిత్రమ్మ తదితరులున్నారు.

# సేవా లాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

*హాలియా, ప్రభాతవార్త జనవరి 31:*



శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావునాయక్ కోరారు. బుధవారం హాలియాలోని ఇన్స్పెక్షన్ బంగ్లాలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామ స్థాయి, మండల స్థాయి సంఘం కమిటీ వేయాలని పిలుపునిచ్చారు. త్వరలో నాగార్జునసాగర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేయడంలో నియోజకవర్గ ముఖన్య నాయ కులు అందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు సంబంధించిన బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే నోటిఫికేషన్ వేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి భగవాన్ నాయక్, ధనావత్ భాస్కర్‌నాయక్, ధనావత్ ధన్‌సింగ్ నాయక్, డాక్టర్ రవినాయక్, జటావత్ రవినాయక్, కేతావత్ బిక్షనాయక్, రమావత్ రవినాయక్, బాణావత్ సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో ఉపాధ్యాయ సంఘాలను కలిసిన తీన్మార్ మల్లన్న

*హాలియా, ప్రభాతవార్త జనవరి 31:*



త్వరలో జరగనున్న ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో తీన్మార్ మల్లన్న బుధవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సంఘాల నాయకులను కలిశారు. ఈసందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనకు సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక ట్రైం పాఠశాలకు వెళ్లిన తీన్మార్ మల్లన్న అపాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం అయి త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదుపై ఉపాధ్యా యులకు అవగాహన కల్పించారు. పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని ఉపాధ్యా యులకు సూచించారు. అనంతరం ట్రైం స్కూల్ యజమాన్యం మందా నరేందర్‌రెడ్డి తీన్మార్ మల్లన్నను శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో హాలియా జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు వెంకటరాంరెడ్డి, షర్ఫొద్దీన్, ట్రైం పాఠశాల ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ది హాలియా టైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

*హాలియా, ప్రభాతవార్త జనవరి 31:*



ది హాలియా టైలర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు అదిమూల అంజనేయులు అధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులుగా అయిటిపాముల శ్రీనివాస్, కార్యదర్శిగా ముసిని యాదగిరి, సహాయ కార్యదర్శిగా అయిటిపాముల రాము, కోశాధికారిగా చేపరి శ్రీనివాసచారి, గౌవ అధ్యక్షులుగా గడ్డం రమణయ్య, కొంగరి రవి, గౌరవ సలహాదారులుగా అదిమూల అంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా హరిబాబు, చైతన్యనాయక్, గడ్డం కృష్ణ, శ్రీను, బ్రహ్మాచారి, శ్రీనునాయక్, సీహెచ్ వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు అయిటిపాముల శ్రీనివాస్ మాట్లాడుతూ అందరం కలిసి ఐక్యంగా టైలరింగ్ సమస్యలపై పోరాడాలన్నారు.

# కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సహకారంతో వాష్‌రూంల నిర్మాణం

*బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ వారి సహకారంతో వాష్ రూమ్ ఇనర్మాణం కోసం బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, డిఇ గిరిధర్, కార్యదర్శి అలివేలు, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య, పాలకవర్గ సభ్లుయు బాషబోయిన రమేష్, దేశం శ్రీకాంత్, బండిమీది జ్యోతి శ్రీరామ్, కడెం ఉమాదేవి, పాండురంగం, కొండమడుగు కాంగ్రెస్ అద్యక్షులు పంజాల ఆంజనేయులు, రాజమల్లేశం, వెంకటేశం, ఎండి.అప్సర్, ఉపాధ్యాయులు చందా రమేష్ తదితరులున్నారు.

# ప్రత్యేక సర్వసభ్య సమావేశం

*బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా 2024-25 సం.రం 15వ వార్షిక సంఘం నిధులతో కార్యాచరణ ప్రణాళిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, సూపరిండెంట్ హరి, సర్పంచు లు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

**FORM No.3**
**(See Regulation 15(1)(a))**
**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-II**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad -500001**
**AT: HYDERABAD**
**Case No.O. A. / 85 / 2023**
**Summons under sub-section (4) OF Section19 of the ACT, read with sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules 1993**
**Canara Bank,**
SME Kukatpally Branch, Hyderabad
**...Applicant**
and
**M/s. Laxmi Industries And others**
**...DEFENDANTS**
To,
**1. M/ s. Laxmi Industries, (D-1)**
Rep. by its partners, R/o. Sy.No.860, Plot No.2-B, IDA Bhongir, Bhongir (V), Bhongir Mandal, Yadadri-Bhongir District-508116.
**SUMMONS**
Whereas the OA No.85 OF 2023 was listed before the Hon'ble Presiding Officer on 17.1.2024. Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.4,67,96,427.34 ps.,** (Rupees Four Crores Sixty Seven Lakhs Ninety Six thousand Four hundred and Twenty Seven and Thirty Four paise only)
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the **Registrar, on 1.3.2024 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.
*GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS THE **23rd DAY OF January 2024.***
**Sd/- REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
1st Floor, Triveni Complex, Abids,
Hyderabad -500001

# స్టాఫ్ నర్సు ఉద్యోగానికి ఎంపికైన సంస్థాన్ యువతి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 31 ప్రభాతవార్త*



కెతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్సు ఫలితాల్లో సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంకు చెందిన జానిబేగం ఎంపికైంది. హైద్రాబాద్‌లోని ఎల్బీ నగర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహాలు జానీబేగంకు స్టాఫ్ నర్సు ఉగ్యోగ నియామకాన్ని అందజేశారు.

# ప్రాధమిక ఆరోగ్య సెంటర్‌ను సందర్శించిన సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ

*బీబీనగర్, జనవరి 31 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ సమీపంలో గల నాలుగు నెలల క్రితం వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్న వైద్య బృందానికి, వైద్య బృందాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెలుతున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు దస్తగిరి, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, పొట్ట అంజి, మంగ లత లింగేష్, గోరుకంటి సత్యలక్ష్మీ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.



# ప్రత్యేక అధికారుల పాలనలోనే గ్రామపంచాయితీలు

### ముగిసిన సర్పంచ్‌ల పదవీ కాలం
### ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత
### పార్లమెంట్ ఎన్నికల తరువాతే పంచాయితీ ఎన్నికలు

*అనంతగిరి, జనవరి 31 ప్రభాతవార్త*

ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలు. అవి అభివృద్ధి చెందితేనే దేశం అన్ని రంగాల్లో ముందుకెళ్తుంది. అలాంటి గ్రామపంచాయితీల విషయంలో పాలకులు ముందస్తు ప్రణాళికలు చేపట్టడం లేదు. ప్రధానంగా గ్రామపంచాయితీ పరిపాలనలో కీలకమైన పాలక మండళ్ల పదవీ కాలం రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో పంచాయితీల ఎన్నికల నిర్వహణపై ఇంకా సందిగ్ధత పరిస్థితులే కనిపిస్తున్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తయ్యాక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాకుంటే ప్రత్యేకాధికారుల పాలన అమలు తథ్యమన్న అభిప్రాయం సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది. స్వరాష్ట్ర ఆవిర్భావం తరువాత దశాబ్ద కాలం అనంతరం మూడో దఫా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. బీసీ రిజర్వేషన్లు పెంచే యోచనలో రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు ఉండడంతో పంచాయితీ ఎన్నికల జాప్యం అనివార్యంగా మారనుంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 475 గ్రామపంచాయితీలు ఉండగా వీటిని 2019 జనవరిలో ఎన్నికలు నిర్వహించారు. అదే ఏడాది ఫిబ్రవరి 2న గ్రామపంచాయితీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుతీరాయి. ఈ పాలకమండళ్లు సరిగ్గా ఈ ఏడాది ఫిబ్రవరి 1తో పదవీ కాలం ముగియనుంది. తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం - 2018 ప్రకారం పదవీ కాలం ముగియగానే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏదైనా కారణాలతో ఎన్నికలు నిర్వహించలేకపోతే ప్రత్యేకాధికారిని పర్సన్ ఇంచార్జిలుగా నియమించాలి. పదవీ కాలం ముగుస్తున్నప్పటికీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఇప్పటి వరకు ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ అంశంతో ముడిపడడంతో పాటు పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండడంతో గ్రామపంచాయితీ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే అవకాశం కనిపించడం లేదు. పదవీ కాలం ముగుస్తుండడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త పాలకమండలి కొలువుతీరే వరకు ప్రత్యేకాధికారుల పాలన గ్రామపంచాయితీలకు మండల స్థాయి అధికారులు, అంతకంటే చిన్న జిపిలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో సీనియర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, మార్కెట్ ఉద్యోగులను ప్రత్యేకాధికారులుగా నియమించనున్నారని తెలుస్తుంది.

**పెండింగ్ బిల్లులపై సర్పంచ్‌ల ఆందోళన...**

పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్నా సర్పంచ్‌లకు రావాలి్సన పెండింగ్ బిల్లులపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కేంద్రం నుండి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచే గ్రామపంచాయితీల్లో నిర్వహణ సిబ్బంది, అరొకరగా ఇస్తూ కాలం నెట్టుకొచ్చారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత వ్ం ఇచ్చే రాష్ట్ర ఆర్థిక సంఘం(ఎస్ఎస్‌సి) అందించే నిధుల్లోంచే సిబ్బంది వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎస్‌సి నిధులను దాదాపు ఏటా ఇవ్వకపోవడంతో కేంద్ర నిధులను జీపీల నిర్వహణ కోసం వెచ్చించక తప్పని పరిస్థితి సర్పంచ్‌లకు నెలకొంది. చాలా గ్రామాల్లో సర్పంచ్‌లు తమ స్వంత డబ్బులను, అప్పులు తీసుకువచ్చి సిబ్బంది వేతనాలు, నిర్మాణ పనులు చేపట్టారు. ఈ బిల్లులన్నీ వారికి రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఒక్కొక్క జీపీల్లోనే రూ. 8 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉన్నాయి. జీపీ నిధులతో చేసిన పనులు ఎంబి రికార్డు పూర్తయి ఆన్‌లైన్‌లో సమర్పించినప్పటికీ ఖాతాల్లో నిధులు లేకపోవడంతో బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి.

## నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలం

*నడిగూడెం, జనవరి 31 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసకువస్తామని చెప్పి విస్మరించిందన్నారు. 10 శాతం ధనవంతుల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారన్నారు. దేశాన్ని అప్పుల పాలు చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ అభివృద్ధి చేసిందన్నారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయాలన్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపాలి

*నడిగూడెం, జనవరి 31 ప్రభాతవార్త*

భూగర్భ నీటి మట్టం అడుగంటుతున్న నేపథ్యంలో సాగర్ నీటితో చెరువులను నింపి వేసవిలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ప్రభుత్వం తాగు నీటి అవసరాల నిమిత్తం సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసినందున చెరువులు, కుంటలను నింపితే తాగు నీటి సమస్య ఉండదన్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ నీటి మట్టం ఇప్పటి నుండే తగ్గుతుందన్నారు. మరో నెల రోజులు గడిస్తే నీటి మట్టం మరింత తగ్గి తాగు నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా చెరువులు, కుంటలను నింపి తాగు నీటి సమస్యల నివారణ చర్యలను చేపట్టాలన్నారు.

## పదవీ విరమణ సర్పంచ్‌లకు సన్మానం

*మర్రిగూడ, జనవరి 31 ప్రభాతవార్త*



సర్పంచ్‌ల పదవీ కాలం నేటితో ముగియనున్న సందర్భంగా బ ుధవారం మండల కేంద్రంలో మండల సర్పంచ్‌లను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన అధ్యక్షుడు రమావత్ బిచ్చునాయక్, పాక నగేష్, మాదగోని శేఖర్ పాల్గొన్నారు.

## బిసి కులగణన నిర్ణయం హర్షణీయం

*నడిగూడెం, జనవరి 31 ప్రభాతవార్త*

రాష్ట్రంలో బిసి కులగణన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని బిసి సంక్షేమ సంఘం నాయకులు అంటున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం బిసి కులగణన చేపడతామని ప్రకటించడాన్ని వారు స్వాగతిస్తున్నారు. జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో బిసిల కులగణన బిల్లు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొనడంతో బిసిలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బీహార్ రాష్ట్రంలో కులగణన అమలు చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో సైతం అమలు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బిసిల కులగణన చేపట్టేందుకు కాంగ్రెస్ నిర్ణయించడం పార్టీకి ఎన్నికల్లో ప్రయోజనం కలగనుంది. శాసనసభ ఎన్నికల్లో సైతం బిసిలకు పోటీ చేసేందుకు తగిన ప్రాధాన్యత కల్పించిన కాంగ్రెస్ జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కూడా తగిన ప్రాధాన్యత కల్పించేందుకు నిర్ణయించడం హర్షణీయమని ఆ సంఘం నాయకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకంగా పేర్కొనవచ్చంటున్నారు.

## వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

*కోదాడ రూరల్, జనవరి 31 ప్రభాతవార్త*



విశ్రాంత ఉద్యోగులు సమస్యలకు దూరంగా ఉంటూ వృద్యాప్యాన్ని సంతోషంగా గడపాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వై. లక్ష్మీనర్స య్య, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, అమృతారెడ్డి, విద్యాసాగర్, చిగురుపాటి వరప్రసాద్‌రావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, గడ్డ ం నర్స య్య, భిక్షం, శోభ తదితరులు పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*మునగాల, జనవరి 31 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మునగాలతో పాటు మండల పరిధిలోని రేపాల, నేలమర్రి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రారంభించారు. అదే విధంగా మాధవరంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, ముకుందాపురంలో కమ్యూనిటీ హాల్, సొసైటీ భవన నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందకు తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ చింతకాయల ఉపేదర్, కొలిశెట్టి బుచిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, తంగెళ్ల చిన్నా, ఉప్పుల రజితా జానకిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోడపత్రికల ఆవిష్కరణ

*మునగాల, జనవరి 31 ప్రభాతవార్త*



జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా సైన్స్ చెకుముఖి సంబరాల గోడపత్రికను బుధవారం స్థానికంగా ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫిబ్రవరి 3వ తేదీన జరిగే సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆమె అభినందించారు. ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జాఫర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి, మండల ప్రముఖులు నల్లపాటి శ్రీనివాస్, జెవివి జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్‌బాబు, వైవి నారాయణరెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

*మునగాల, జనవరి 31 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకు ందా పురం ఇందిర అనాధ వృద్ధాశ్ర మంల ో స్థానిక గ్రంధాలయ అధికారిణి దేవ బత్తిని లలితాదేవి వారి తమ్ముడు దేవినేని సాంబశివరావు జ్ఞాపకార్థం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, వికల ాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు బంధువుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదల ఆకలి తీర్చడం ద్వారా మనశ్శాంతి చేపడుతుందన్నారు. అనంతుల శ్రీను, గండు సతీష్, నాగరాజు, మోహన్, ఈశ్వర్, ఉపేందర్, జి. ఈశ్వర్, లింగరాజు, యశ్వంత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి చెందుతుంది

ఎంపిపి మనిమిదే సుమన్

సర్పంచులకు ఘనంగా సన్మానం



**నల్లగొండ అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందని నల్లగొండ ఎంపిపి మనిమిదే సుమన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో సర్పంచులు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాలలో ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా ఆయా గ్రామాలలో సర్పంచులు చేసిన సేవలు గొప్పయని కొనియాడారు. జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. నల్లగొండ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిఓ మాధవరెడ్డి, ఎంపిటిసిలు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

**నాగార్జునసాగర్, జనవరి 31, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ఎడమ కాలువకు త్రాగునీటి అవసరాల నిమిత్తం నీటిపారుదల శాఖ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నీటిని విడుదల చేశారు. ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ పూర్తిగా డెడ్ స్టోరేజ్ ఉండడంతో త్రాగునీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేస్తున్నారు. రోజుకు 1000 క్యూసెక్కులు చొప్పున 1.2 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ నీటిని కేవలం త్రాగునీటి అవసరాల కొరకే వినియోగించాలని అధికారులు సూచించారు. నాగార్జునసాగర్ డ్యాం ప్రస్తుత నీటిమట్టం 520 అడుగులు, సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుగా ఉంది.



## అల్లందేవిచెర్వులో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 31 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరు కాగా కార్యక్రమంలో ఉప సర్పంచు బద్దం సునిత, వంటల గణేష్, స్వామి, రాజు, అండాలు, జయమ్మ, సుర్వి మహేశ్వరీ, ఏర్పుల రాజేష్, తిరుపతయ్య, రమేష్, కొలు శ్రీనివాస్‌రెడ్డి, పొట్ట సత్యం, వీరమల్ల కార్తీక్, సాయి, శ్రీనివాస్, కృష్ణ, శేఖర్ తదితరులున్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల ర్యాలీ

*నాగార్జునసాగర్, జనవరి 31, ప్రభాతవార్త:*




రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా నాగార్జునసాగర్ విజయపురి టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీసన్న ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెర్కాలని పోలీస్ స్టేషన్ నుండి పైలాన్ పిల్లర్ మీదుగా బస్టాండ్ చేరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు పాటించి తమ కుటుంబాలను కాపాడుకోవాలని మనిషి ప్రాణం విలువ అయినది అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. యువత క్షణికావేశంలో వేగంగా వెళ్లి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎస్ఐ సంపత్‌గౌడ్, తిరుమలగిరి ఎస్ఐ సురేష్, నాట్కోట్రస్ట్ పిఆర్ఓ రంజిత్, నాట్కో సిబ్బంది పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. వాహనదారులు, ప్రజలతో రోడ్డు ప్రమాదాలు నివారణపై సామూహిక ప్రతిజ్ఞను సిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## గాంధీ పార్కు స్థలాన్ని పరిరక్షించాలని మున్సిపల్ చైర్మన్‌కు వినతి

*చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్కుకు ఉన్న ఎకరం 4 గుంటల భూమిని పరిరక్షించి పార్కు అభివృద్ధి చేయాలని కోరుతూ బుధవారం శివాజీ యూత్, బిజెపి మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్కులో ప్రైవేటు షాపులకు చెందిన వాహనాలను పార్కింగ్ స్థలంగా ఉపయోగిస్తున్నాయని, డ్రైనేజిని పాత మోడీ ప్రాంతంలోనే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, వెంకటేశం, అన్నమోని గోవిందరాజు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, ఎల్లంకి పాండు, రాజపేట అశోక్, కాసుల వెంకటేశం, బడుగు కృష్ణ, ఊడుగు శ్రీనివాస్, కొక్కు శ్రీధర్, దుర్గయ్య తదితరులున్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు వినతి

*చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సర్వే నెం. 113, 114 సర్వే నెంబర్లల్లోని ప్రభుత్వ భూముల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై సదరు సర్వే నెంబర్లల్లో ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించిన తర్వాత అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్‌కుమార్, శ్రీనివాస్, నాగరాజురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, కుమార్, సాయిలు, అశోక్, రవి, మల్లేశం, శంకర్, రాజేష్ తదితరులున్నారు.



## బైండోవర్‌ను అతిక్రమించి మద్యం విక్రయిస్తున్న వ్యక్తికి రూ.50 వేల జరిమానా

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 31 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య ఆదేశాల మేరకు సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో బైండోవర్‌ను అతిక్రమించి మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ ప్రత్యేక తనిఖీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం అమ్ముతుండగా వెంకటేష్ అనే వ్యక్తిని పట్టుకుని అతడిపై కేసు నమోదు చేసి తహాశీల్దార్ దగ్గర రూ.లక్ష వరకు బైండోవర్ చేశారు. అక్రమంగా బెల్టు షాపులు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పుట్టపాక గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి గతంలో బైండోవర్ చేయగా మద్యం అమ్ముతున్నాడు. అతడిని తహాశీల్దార్ ముందు బైండోవర్ చేసి అతడికి రూ.50 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. వీరికి మద్యం విక్రయించిన చౌటుప్పల్‌లోని బాలాజీ వైన్ షాపు, పట్టుపాక అశోక్‌కు అమ్మిన గట్టుప్పల్‌కు చెందిన శ్రీ లక్ష్మీ వైన్ షాపు వారిపై కూడా కేసు నమోదు చేశారు.

## తీన్మార్ మల్లన్నకి స్వాగతం పలికిన గ్రాడ్యుయేట్ అభ్యర్థులు


*గుర్రంపోడ్, జనవరి 31, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల కేంద్రానికి విచ్చేసిన క్యూ గ్రూప్ మీడియా అధినేత తీన్మార్ మల్లన్నకి గ్రాడ్యుయేషన్ అభ్యర్థులు ఘన స్వాగతం పలికారు. గుర్రం పోడ్ మండల కేంద్రానికి ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన ఆయన వచ్చే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రాడ్యుయేట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త జనవరి 31:*



అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని 5 లక్షలు ఎమ్మెల్సీ సీడీపీ నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమతి పురుషోత్తం, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మున్నా, చింతకాయల వెంకటేశ్వర్లు, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, షేక్ జానీ, జలీల్, నిమ్మల శ్రీకాంత్‌రెడ్డి, కొట్టాల శ్రీను, గ్రామస్థులు దైద కాశయ్య, సీత, నాగరాజు, ఇరిగికొండలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి ఎస్ఐగా శివతేజ

*కేతేపల్లి, జనవరి 31, ప్రబాతవార్త:*



కేతేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శివతేజ పదవీ బాధ్యతలు స్వీకరించారు. మిర్యాలగూడ రూరల్ నుంచి బదిలీపై కేతేపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు శాంతియుతంగా మెలగాలని ప్రతి ఒక్కరు చట్టబద్ధంగా నడుచుకోవాలని అన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కొత్తగా వచ్చిన ఆయనకు శాలువాలతో సన్మానించారు.

# గాంధీజి పాఠశాలలో ఘనంగా 44వ వార్షికోత్సవం

**చండూరు.31జనవరి,ప్రభాతవార్త:** గాంధీజి పాఠశాలలో బుధవారం 44వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నృత్యాలు వీక్షకులను ఆకర్షించాయి , వినూత్న రీతిలో జరిగిన ఈ సాంస్కృతి కార్యక్రమాలు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి.అదేవిదంగా జబర్దస్త్ నటులు నవీన్, శాంతి కుమార్ వినోద్‌ల కామెడీ షో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాకను పురస్కరించుకుని సాంప్రదాయ పద్దతిలో పూర్ణకుంభంతో వేద ఆశీర్వచనాలతో స్వాగతం పలికిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అద్యాప బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విలువలతో కూడిన విద్యనందించడంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కావలసిన అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని , అందుకు కృషి చేస్తున్న అధ్యాపకులను , సిబ్బందిని అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన ,ఇంగ్లీష్ మీడియంలో విద్యను మధ్యతరగతివారికి అందుబాటులో తక్కువ ఫీజుతో అందిస్తున్న గాంధీజి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులును ఎమ్మెల్యే ప్రముఖంగా ప్రశంసించారు. కార్యక్రమంలో వేలాదిగా తల్లిదండ్రులు , పుర



జనులు, అతిథితులతో పాఠశాల ప్రాంగణం జన సంద్రంగా మారింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి, డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి, కందాల పాపిరెడినడ, యానాల ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ కొర్రపాటి సుధాకర్, సిహెచ్ వెంకటఫణి, కొల్లు దామోదర్‌రావు, ఏ. రవీందర్‌రెడ్డి, భుక్య యాకోబ్ నాయక్, ఏలకట్ల గురువారావు, అత్తి వెంకటయ్య, ఉప్పు సురేష్, జివి రావు, ఎం.చెన్నయ్య గౌడ్ , అధికార, అనధికార ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,అద్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

## కస్తాలలో మద్యం నిషేదం

**చండూరురూరల్.31జనవరి,ప్రభాతవార్త:**



మండలంలోని కస్తాల గ్రామంలో బెల్టు షాపుల కట్టడికి మనుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామ పంచాయతీ పరిధిలోని బెల్టు షాపు యజమానులు గ్రామ పెద్దలు, ఎంపిటిసిల సమక్షంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నేటి నుండి బెల్టు షాపులను నిర్వహించమని, మందు అమ్మకం,షాపుల నిర్వహణ చేయమని స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్ ఎఫ్ఎస్‌సిఎస్ సి బ్యాంకు డైరెక్టర్ కట్ల భిక్షం ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు పంగా రామకృష్ణ, జాల రవీందర్‌రెడ్డి, దోనాల శ్రీనివాస్‌రెడ్డి,అంబిడి విష్ణువర్ధన్‌రెడ్డి,గురజాల స్వామి, గ్రామ పెద్దలు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మించాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వినతి పత్రం

**చండూరు.31జనవరి,ప్రభాతవార్త:** జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రహరీ గోడను రహదారి విస్తరణలో భాగంగా మూడు మాసాల క్రితం కూల్చివేయడం జరిగింది. నేటి వరకు ప్రహరీగోడ లేక ఉపాధ్యా యులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రహరీగోడ లేకపోవడం వల్ల మేకలు, పందులు, కుక్కలు పాఠశాల ఆవరణలోకి వచ్చి తరగతి గదుల్లో యథేచ్ఛగా తిరుగుతున్నాయి.దీనికి తోడు



చేస్తున్నారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి పాఠశాల ప్రహరీ గోడను నిర్మించే విదంగా అధికారులను ఆదే శించాలని కోరారు. పాఠశాలలో మొత్తం 250మంది బాలికలు, 150 సౌ చాయాలు ఇబ్బందులు పడు తున్నారు.ఉన్నవాటిని శుభ్రం చేయడానికి సిబ్బంది లేక ఇబ్బంది ఏర్పడుతుందని విద్యార్థులు

పాదచారులు పాఠశాల ఆవరణలోకి వచ్చి మూత్రవిసర్జన చేస్తున్నారు.దీనివల్ల దుర్వాసన వెదజల్లుతూ విద్యార్థులు అనారోగ్యంపాలు అవకాశాలు మెండుగా ఉన్నాయి, కుక్కలు విద్యార్థులను కరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం వాపోతున్నారు. మూత్రశాలలను శుభ్రం చేయడానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సైదాబాబుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:**



చిట్యాల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డి. సైదాబాబుకు మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేశబోయిన లింగస్వామి, గోలి నరేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు గోలి అరవింద్, దేశబోయిన లింగస్వామిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో జరుగుతున్న దొంగతనాలను అరికట్టాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన ప్రాంతాలలో బారికేడ్లు, సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఐని కోరారు.

# గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం - ఎంపిపి పెండెం సుజాత



**గరిడేపల్లి,జనవరి 31 ప్రభాతవార్త** గిరిజన తండాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గరిడేపల్లి ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని గారకుంటతండలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయ తీ నూతన భవనాన్ని బుధవారం ఆమె సర్పంచు గుగులోతు బాబునాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు గిరిజన గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇ స్తున్నట్లు తెలిపారు.గిరిజన తండాల్లో కనీస సౌకర్యాల రూపకల్పనపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. గతంలో గ్రామం నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతుంటే వంతెన నిర్మాణం కూడా చేపట్టటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్,మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌ డ్, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ బండా నర్సిరెడ్డి, ఉపసర్పంచు రాంకోటి, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమ్య, గ్రామ పెద్దలు రూప్‌సింగ్, పూల్యా, సురభి సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతలు పాటించడంలేదు;

జెల్లెల పెంటయ్య

**రామన్నపేట, జనవరి31 ప్రభాతవార్త :** రామన్నపేట పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో నాణ్యతలు పాటించడంలేదని సి.పి.యం జిల్లా కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య అన్నారు. సి.పి.యం నాయకుల బృందంతో కలిసి బుదవారం ఆయన రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించి మాట్లాడుతూ డివైడర్ వర్క్స్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా చేపడుతున్నట్లు, ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారు ఇష్టారాజ్యాంగా పనులు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. నాసిరకం సమెంటుతో తక్కువ పరిమాణంతో సిమెంటు వాడడం మూలంగా అది వెంటనే పెచ్చులూరి పోతుందని బయటికి పూతలాగా సిమెంటును పూసి కనబడకుండా చేస్తున్నారని, సంబందిత అధికారులతో కాంట్రాక్టర్ కుమ్మక్కై ఉండటంతో నాసిరకంగా పనులు చేస్తున్నా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన చోట డైవర్షన్ ఇవ్వకుండా వారి ఇష్టానుసారంగా ఇస్తుండటంతో భవిష్యత్తులో ప్రయాణి కులకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని, స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డైవర్షన్ ఇచ్చినట్లైతే కొమ్మాయిగూడెం నుండి రాకపోకలు సాగించే పాఠశాలల బస్సులు కాని ఇతర ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ఈ పనులను పరిశీలించి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని లేని యెడల సి.పి.యం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.యం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ళ నర్సింహాచారి, గాదె నరెందర్, గొరిగె సోములు, నీల అయిలయ్య, పాషం రాంరెడ్డి, మునుకుంట్ల లెనిన్, పిట్టల శ్రీనివాస్, ఎర్ర రవీందర్, నాగయ్య, రాసాల రమేష్, శానగొండ వె ంకటేశ్వర్లు పాల్గొన్నారు



## శ్రీశ్రీశ్రీ జమదగ్ని మునిరాజు రేణుకా ఎల్లమ్మతల్లి కళ్యాణం

**రామన్నపేట, జనవరి31 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 1గురువారం రోజున శ్రీశ్రీశ్రీ జమదగ్ని రేణుకాఎల్లమ్మ తల్లిల కళ్యాణ మహోత్సవంతో పాటు శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ, శ్రీశ్రీశ్రీ మైసమ్మతల్లి, శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మతల్లి పండుగలు, అలాగే శ్రీశ్రీశ్రీ భ్రమ రాంభ మల్లికార్జునకేతమ్మల కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు దేవుని సోనుస్వామి(గోర్ల శ్రీశైలం) తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుదవారం ప్రత్యేక పూజలు చేపట్టినట్లు పుట్టకమ్ముట, పట్టబంగారం తెచ్చుట, గంగతెప్ప తీయుట చేపట్టగా గురువారం స్వామి వార్ల కళ్యాణమహోత్సవం, అనంతరం అన్నదానం చేపట్టనున్నట్లు ఈ భక్తి కార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని సోనుస్వామి బుదవారం తెలిపారు.



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచి, పాలకవర్గ సభ్యుల పాత్ర కీలకం





**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:**
అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్ళడంలో సర్పంచులు, పాలకవర్గ సభ్యులు పాత్ర కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యుల పదవీకాలం ఐదేళ్ళు పూర్తి చేసుకున్న నేపథ్యంలో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి వట్టిమర్తి గ్రామాల్లో ఆ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి సర్పంచ్ రత్నం పుష్పమ్మనర్సింహ్మా, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు గోపగోని నర్సింహ, బొడిగె బాలరాజు, గరిషె శ్రీనివాస్, అన్నెబోయిన వరలక్ష్మి వెంకటేష్, బుస్సు పార్వతమ్మ శంకరయ్య, బుస్సు లింగస్వామి, మాలిగ వాణి లింగస్వామి, మైళ్ళ గీతపరమేష్, మారగోని విజయ అంజయ్య, కోఆప్షన్ సభ్యులు బస్సు భిక్షపతి, బుస్సు అంజమ్మ ముత్తయ్యలను పంచాయతీ కార్యదర్శి ఎం.కృష్ణయ్య, మండల కోఆప్షన్ సభ్యుడుషేక్ మోసిన్, ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మ కుమారస్వామి, వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అదే విధంగా వట్టిమర్తి గ్రామంలో సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ల నరేష్‌యాదవ్, పాలకవర్గ సభ్యులను పంచాయతీ కార్యదర్శి ఉప్పునూతల నర్సింహ్మా, సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డిలు వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు రమేష్, జానకి, వైద్యురాలు స్రవంతి, ఎఎన్ఎం పుష్పలత, విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ అరుణ, బిల్ కలెక్టర్‌మేడి సుధాకర్, పిల్లి విజయ్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపిటిసి సభ్యులకు గ్రామపాలన బాధ్యతలు అప్పగించాలి

## ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్దబోయిన సత్తయ్య యాదవ్

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదేళ్ళ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించకుండా ఎన్నికలయ్యే వరకు ఎంపిటిసి సభ్యులకు ఆ బాధ్యతలు అప్పగించాలని ఎంపిటిసిల ఫోరం చిట్యాల మండల అధ్యక్షులు పెద్దబోయిన సత్తయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల మాదిరిగానే ఎంపిటిసి సభ్యులు ప్రజల ఓట్లతో గెలుపొందారని, గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు వారికి కూడా అవకాశం కల్పించాలన్నారు. అధికారులకు బాధ్యతలు అప్పగించడం వలన ప్రజాప్రతినిధులైన ఎంపిటిసిలను అగౌరవపరిచినట్లవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అధికారులకు తమ శాఖల్లో విధులు నిర్వహిస్తుండగా అదనంగా



గ్రామపాలన బాధ్యతలు కూడా అప్పగించడం వల్ల పని ఒత్తిడికి గురవుతారని ప్రజలకు సరైన సమయం లో అందుబాటులో ఉండకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీంతో గ్రామాలభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందన్నారు. ఈ తరుణంలో ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించకుండా ఎంపిటిసి సభ్యులకు అప్పగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజలకు సేవ చేస్తే ఆదరిస్తారు

## మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రజల్లోకి వెళ్లి సేవలు చేస్తే తప్పకుండా ఆదరిస్తారని మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు పదవీకాలం ఐదేళ్ళు పూర్తి చేసుకున్న నేపథ్యంలో చిట్యాల మండలం లోని పెద్దకాపర్తి ఆ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి జలందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, వార్డు సభ్యులు చిలమల్ల మౌనిక మసూద్ రెడ్డి, మర్రి విజయ శేఖర్‌రెడ్డి, తెల్సూరి లింగయ్య, గుండెపూరి చంద్రయ్య, చేపూరి భవాని బాబురావు, ఏర్పుల దామోదర్, గంజి శ్రీను, తోటకూరి సత్తయ్య లక్ష్మయ్య, ఒర్సు శ్రీను, సిలివేరు సుగుణమ్మ శివయ్యలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయ సహ కారాలు అందించడం అలవర్చుకోవాలన్నారు. అధికారులు ప్రజా



ప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధి పథంలో నడిపిన సర్పంచుల పాత్ర కీలకమని వారు గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి ముద్దసాని నీత రమణారెడ్డి నాయకులు తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు

**చిట్యాల రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:**
వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని మలిదశ తెలంగాణ ఉద్యమనేత, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు అన్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని పలువురి పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను సేకరించి ఆయన నాయబ్ తహశీల్దార్ వి. రాగ్యానాయక్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నవంబర్ 1వ తేది నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్ళు నిండిన వారందరూ ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులు శాసన మండలి ఓటరు జాబితాను కొత్తగా రూపొందించనున్నారని, గత ఎన్నికల్లో ఓటరుగా నమోదు వారు కూడా మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టభద్రులు ఓటరు నమోదు గడువు ఈనెల 6వ తేది ముగుస్తున్నందున మండలంలోని ప్రతి ఒక్కరు పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల దినేష్, శ్రీను, సత్యనారాయణ, తదిదరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ చైర్మన్‌కు డైరీ అందజేత

**చిట్యాల, జనవరి 31, ప్రభాతవార్త:**



పిఆర్‌టియు డైరీని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొసనం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అంబటి సత్తయ్య, మిద్దెల శ్రీధర్, యానాల ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం

## గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట - ఎమ్మెల్యే వీరేశం

**నార్కట్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త**



గత పాలకుల అరాచకాలకు చరమగీతం పాడుతూ తెలంగాణ ప్రజల తీర్పుతో కొలువుదీరిన ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గ్రామపంచాయితీల అభివృద్ధికి పూర్తి కృషి చేస్తామని నికరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి మండలం గోపలాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవాన్ని ఆయన మండల ఎంపిడిఓ యాదగిరితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వం పాలనలో గ్రామపంచాయితీలు అభివృద్ధికి నోచుకోలేదని, అన్ని గ్రామాలలో కూడా మైలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను అందిరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల శ్రీనివాస్, పుల్లెంల అచ్చాలు, వేముల సత్తయ్య, మచ్చగిరి, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**నార్కట్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త**

ప్రతి దుకాణంలోను నిబంధనలకు అనుగుణంగా యాంగి పంటకు సరిపడ యూరియా, డిఏపి, పొటాష్ మరియు కాంప్లెక్స్ ఎరువులు అన్నింటిని అందుబాటులో ఉంచాలని, నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని, ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోఇ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. ఆయా ఎరువుల విక్రయ కేంద్రాలలో ఉన్న నిల్లవలు మరియు పిఓఎస్ మిషన్లో ఆన్‌లైన్ ద్వారా నిక్షిప్త నిలలవలను సమీక్షించారు. ఎటువంటి నిర్లక్ష్యాలను కానీ, కల్తీలకు గానీ పాల్పడినట్లైతే చట్టపరమైన చర్యలు తప్పవని అధీకృత డీలర్లందరికీ సూచించారు. రైతులు యాసంగి సీజన్లో పండించే పంటల వివరాలు సంబంధిత విస్తరణ అధికారులకు తెలియపరిచి నమోదు చేయించుకోవాలని తద్వారా రాబోయే పంటల కొనుగోలు సమయంలో అందరికీ సులభతరం అవుతుందని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి గిరిప్రసాద్ , సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 31 ప్రభాతవార్త** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిన వేంత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొర్రెల మార్కెట్ యార్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**చౌటుప్పల్, జనవరి 31 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా మాంసాహారులకు అనుగుణంగా గొర్రెల మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వలిగొండ రోడ్డులో ఏర్పాటు డా॥శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డును ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని యార్డును మరింత విస్తరించేందుకు సైతం తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా కాత్రేవు, ఎల ్లంబావి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, సిఐ అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బామ్మర్దిని చంపిన కేసులో బావకు జీవిత ఖైదు

### –శిక్ష విధించిన నల్లగొండ సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు

**పెద్దఅడిశర్లపల్లి,జనవరి31,ప్రభాతవార్త:**బామ్మర్ధిని చంపిన కేసులో బావకు జీవిత ఖైదు,వేయ్యి రూపాయలు జరిమాన విధిస్తూ నల్లగొండ సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు తీర్పునిచ్చాడు,గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారంగా నల్లగొండ జిల్లా పిఏపల్లి మండలం తిరుమలగిరి గ్రామాన్నికి చెందిన సీతా ముత్యాలుకు మేడారం గ్రామానికి చెందిన ఎడ్ల మారయ్య కుమార్తైను 20 సంవత్సరాల క్రింతం ముత్యాలమ్మను ఇచ్చి వివాహం చేశారు,వీరికి సంతానం లేకపోవడంతో పూజ అనే అమ్మాయిని దత్తాతకు తీసుకొని పెంచుకున్నారు,ఈ విషయంలో పలుమార్లు గొడవలు జరగడంతో బామ్మర్ధి అంజయ్య,మామ మారయ్యపైన ముత్యాలు కక్ష పెంచుకున్నాడు,2017 మే నెల 25 రాత్రి జీవాల దొడ్డి వద్ద నిద్రిస్తున్న బామ్మర్ధి అంజయ్యను గొడ్డలితో అతికిరాతంగా నరికి చంపాడు,మృతున్ని తండ్రి మారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గుడిపల్లి పోలీసులు ఆధారాలు సేకరించి కోర్టుకు చార్జిషీట్ సమర్పించారు,సాక్ష్యాధారాలు పరిశీలించిన కోర్టు సీతా ముత్యాలుకు జీవిత ఖైదు పాటు వేయి రూపాయలు జరిమాన విధిస్తూ నల్లగొండ సెషన్స్ జడ్జి బుదవారం తీర్పు వెలువరించింది,సాక్ష్యాలు కోర్టుకు సమర్పించి నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకున్న అప్పటి సీఐ శివరాంరెడ్డి,గుడిపల్లి ఎస్ఐ ఎ.రంజిత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రాజు,గుడిపల్లి పిపి నందనపల్లి శ్రీనివాస్,సిడిఒ వెంకటేశ్వర్లు,పి.నరేందర్,ఎన్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



**గుర్రంపోడ్, జనవరి 31, ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని త్వరలోనే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్‌లో భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీష్‌రెడ్డి, ఎంపిపి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, స్థానిక ఎంపిటిసి కుప్ప రాములు, మాజీ ఎంపిపి చనమళ్ళ జగదీష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి,రాదాకృష్ణ కటేపల్లి, రంగినేని నర్సింహ్మారావు, వెల్గపురి కరుణాకర్‌రావు, సర్పంచ్ సయ్యద్‌మియా, పిఏసిఎస్ వైస్ చైర్మన్ యాదగిరి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కమతం జగదీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, ఓబిసి సెల్ అధ్యక్షులు కొత్త నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తా : తీన్మార్ మల్లన్న

**నాగార్జునసాగర్, జనవరి 31, ప్రభాతవార్త:** తీన్మార్ మల్లన్న రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తానని తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం ఆయన సాగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాలను పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు పట్టించుకోలేదని ఈ ప్రభుత్వంలో పాఠశాలలకు అన్ని రకాలుగా అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా స్థానిక బిసి గురుకుల అతిథి ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం అందజేశారు.తాము గత 15 సంవ్సరాలుగా బిసి గురుకుల విద్యాలయంలో అతిథి ఉపాధ్యాయులుగా విధినిర్వహణ చేస్తున్న తాముకు ఎటువంటి ఉద్యోగభద్రత కల్పించలేదని మల్లన్నకు వారు తెలిపారు. అందుకు ఆయన అతిథి ఉపాధ్యాయుల కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శర్మ, మల్లికార్జున్‌రావు, శ్రీనివాస్‌రావు, సైదులు, వీరబాబు, సైదమ్మ, మంగ, శ్రావణి, బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన : ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్,31జనవరి, ప్రభాతవార్త:** కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో 50లక్షల రూపాయల వ్యయంతో మండల కేంద్రంలో నిర్మించనున్న గ్రామ పంచయతీ నూతన భవన నిర్మాణానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ బుధవారం శంకుస్థాపన చేశారు. అదేవిదంగా 70లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని,ప్రతి పేదవాడికి పార్టీ హయాంలో న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలను అతి త్వరలో నెరవేరుస్తామని అన్నారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,షాధిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.త్వరలో కళ్యాలక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయలతోపాటు తులం బంగారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై చేసిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శించే స్థాయి జగదీష్‌రెడ్డిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ,ఎంపిడివో ఇందిరా, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, నాయకులు కట్ట మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, తీగల మల్లారెడ్డి,బండారు లింగారెడ్డి,పగిళ్ల అశోక్‌రెరెడ్డి, దరిపెల్లి వీరన్న, కిరణ్, తోణకునూరి సైదులుగౌడ్, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, బండపల్లి సాగర్, జటంగి గణేష్‌యాదవ్, అబ్బాస్‌అలీ,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు , పార్టీ కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు.



## గల్లీలో ఎవరున్న ఢిల్లీలో మోడీనే

### –భువనగిరి ఎంపీ సీటు బీజేపీదే

### –మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్టలో బుధవారం నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎం విశ్వకర్మ యోజన,లక్ష్మీనరసింహాస్వామి ప్రమాద భీమా నర్సమ్మ భీమా- ప్రతి కుటుంబానికి ధీమా, బీఎల్ఆర్ ఫౌండేషన్ ఇన్సూరెన్స్‌లపై అవగాహన వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ గల్లీలో ఎవరున్న ఢిల్లీలో మాత్రం మోడీనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజలు ఒక సారి ఎంపీగా ఆశీర్వదిస్తే అవకాశమిస్తే రూ.9వేల కోట్ల అభివృద్ధి పనులు చేశానని, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎంపీలు గెలిస్తే అత్యధిక ప్రాజెక్టు నిధులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు






**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** భూదాన్ పోచంపల్లి పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన రామాయణం-నేటి యువతకు ఆదర్శం అనే అంశంపై వక్తృత్వం స్వాతంత్ర్యం-అమరవీరుల త్యాగాలు అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూదాన్ పోచంపల్లి పట్టణ విద్యాసంస్థలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్, గౌతమి గ్రామర్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్, శాంతినికేతన్, జెడ్పిహెచ్ఎస్, బాలుర, జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, సరస్వతి విద్యమందిర్, ఉషోధయ విద్యాలయం, లిటిల్ ఫ్లావర్ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పట్నం కృష్ణ కుమార్, వనం వెంకటేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగెందర్ మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలు విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యం పోటీతత్వం పెంపొదించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. శ్రీ మార్కండేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంలో బహుమతి ప్రధానం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు రుద్ర చందు, ప్రధాన కార్యదర్శి ఆడేపు అరవింద్, సహాయ కార్యదర్శి అటిపాముల ధర్మెందర్, కోశాధికారి సూరపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గానికి ఘనసన్మానం



**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:** బుధవారం గౌష్ కొండ గ్రామంలో సర్పంచ్ పదవీకాలం విరమణ సందర్భంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా సర్పంచ్ ఫక్కీరు లావణ్య దేవేందర్ రెడ్డిని, వార్డు మెంబర్స్‌ని సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

## ప్రమాదకరమైన మూలమలుపు వద్ద వైట్ బ్రేకర్స్, భార్ గేట్స్, రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు




వార్త

కెనాల్ వద్ద జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యులెవరు?

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** ఈ నెల 29వ తేదీన వార్త దినపత్రికలో కెనాల్ వద్ద జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యులెవరు? అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య స్పందించారు. తుర్కపల్లి మండలం ముల్కలపల్లి, సంగ్య తాండ మధ్యలోని కెనాల్ వద్ద ఉన్న ప్రమాదకరమైన మూలమలుపును స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోమని తెలుపగా బుధవారం అధికారులు మూలమలుపు వద్ద వైట్ స్పీడ్ బ్రేకర్స్, భారీ గేట్స్, రేడియం స్టికర్స్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రమాదాలు నివారించవచ్చని చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి వెంటనే చర్యలు చేపట్టినందుకు స్థానికులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రమాద భీమా చెక్కు అందజేసిన

..మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, 31జనవరి, ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కూన్‌రెడ్డి జంగయ్య గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించారు. వారికి బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో వెంటనే స్పందించిన దేవకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మృతునికి సంబందించిన డెత్ సర్టిపికెట్‌లను పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపించారు. వారికి మంజూరు అయిన 2లక్షల రూపాయల చెక్కును బుధవారం దేవరకొండ పట్టణంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, గోపిడి కృష్ణారెడ్డి, ఉజ్జిని నరేంద్రరావు, నీల రవికుమార్, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, 31జనవరి, ప్రభాతవార్త:**

మండలంలోని తాటికోల్, మైనంపల్లి, దుబ్బ తండా, మర్రిచెట్టు తండా, శక్రుతండా, వైదోనివంపు, కొమ్మేపల్లి,పడమటి పల్లి, సభావత్ తండా, సూర్యతండా, కమలాపురం ,వద్య తండా గ్రామాలలో రూ.కోట్ల నిధులతో వివిద అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి

-మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సన్నద్ధం కావాలని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని వైబీఆర్ గార్డెన్స్‌లో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానియి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేతివృత్తులపై ఆధారపడిన ప్రజలకు లబ్ధి చేకూర్చే వికసిత్ భారత్, నరసన్న భీమా, విశ్వకర్మ యోజన పథకానికి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీర్ బందరపు లింగస్వామి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు బొట్టు అబ్బయ్య, బొట్టు కిష్టయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, బండారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

-తహసిల్దార్ శాంతిలాల్



**మోటకొండూర్ ప్రభాతవార్త:** రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అసమానతలను రూపుమాపాలని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలోని పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. కులమత బేధాలు లేకుండా ఆర్థిక అసమానతలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. మారుమూ ప్రాంతాలో కులవివక్ష ఇంకా కొనసాగుతుందని, అలాంటివి లేకుండా అందరం కలిసికట్టుగా నిర్మూలించాలని తెలిపారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు మంచిగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరాస్వామి, ఆర్ఐ సర్పంచ్ బాల సిద్ధులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండలవాసికి నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం

**ఆత్మకూర్. 31జనవరి,ప్రభాతవార్త:**



ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు నాగార్జున్ ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగార్జునను పలువురు బంధువులు, మిత్రులు ,గ్రామస్తులు అభినందించారు.

# గ్రామాలాభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన కృషి అభినందనీయం

**-మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి**

*మిర్యాలగూడ రూరల్, జనవరి 31 ప్రభాతవార్త*

తమను ఎంతో నమ్మకంతో గెలిపించి ప్రజల, గ్రామాలకు రుణం తీర్చుకునేందుకు తమ పదవీకాలంలో వారు చేసిన అభివృద్ధి పనులు అభినందనీయమని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిల ఆత్మీయ అభినందన, వీడ్కోలు సమావేశంలో స్థానిక జడ్‌పిటిసి తిప్పన విజయసింహారెడ్డి, అలగడప పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణతో కలిసి ఆమె మాట్లాడుతూ ప్రజలు స్థానిక అధికారులు అందించిన సహకారంతో ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాలాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అభివృద్ధి పనులకు అధికారం, పదవి ముఖ్యం కాదని, వారికున్న అనుభవంతో ప్రజాసేవను సామాజిక బాధ్యతగా భావించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఉపాధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, పిఆర్ ఎఇ అదినారాయణ, ఎంపిటిసిలు వెలిశెట్టి వీరవేణి, సుజాతబాలునాయక్, తలకొప్పుల సైదులు, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, నూకపంగ విక్టోరియాశ్రీనివాస్, ఎలకాని సుజాతరమణ, బోగబోయిన రాజుయాదవ్, ధరావత్ రామచంద్రునాయక్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, దుండిగాల యాదమ్మశ్రీనివాస్, భూణావత్ లలితాసక్రునాయక్, వలసాని పద్మఅర్జున్‌యాదవ్, పేలపోలు శ్రీలతహరిబాబు, కళామ్మసైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్ట్ శర్మకు కన్నీటి వీడ్కోలు..ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే సంతాపం

*మిర్యాలగూడ క్రైం, జనవరి 31 ప్రభాతవార్త*

సుదీర్ఘకాలంగా జర్నలిస్ట్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నందిబట్ల జనార్ధన్‌శర్మకు బుధవారం ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, పాత్రికేయులు ఘనంగా నివాళులర్పించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) శర్మ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, పయిడిమర్రి నర్సింహ్మారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ, గోదాల జానకిరాంరెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలున్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శర్మపార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి,చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సైదులుబాబులున్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డబ్బీకార్ మల్లేష్, రెమిడాల పరుశురాములు, మల్లు గౌతమ్‌రెడ్డిలు శర్మ మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అదే విధంగా మిర్యాలగూడ ప్రెస్‌క్లబ్ వద్ద శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాత్రికేయ వృత్తిలో ఆయన అందించిన తోడ్పాటును గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఖాజా హమీదొద్దీన్, ఎండి అస్లాం, వాడపల్లి రమేష్, నాజీమ్, నరేందర్‌రెడ్డి, అశోక్, జంగా లక్ష్మణ్‌యాదవ్, కందుల రాంప్రసాద్, మహేష్, అరుణ్, నాగేందర్, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

*మిర్యాలగూడ క్రైం, జనవరి 31 ప్రభాతవార్త*

ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులకు సహకరించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని వీధి వ్యాపారులు, చెప్పుల షాపులు, పూలకొట్టు నిర్వాహకులను స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో రోడ్‌వెల్పుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్నారని, రోడ్ వెల్పు పూర్తయ్యేంత వరకు తోపుడు బండ్లను రోడ్లమీదకి రావద్దని, డబ్బాలను రోడ్లపై పెట్టవద్దన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేకుండా విచ్చలవిడిగా తిరుగున్న వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నాగరాజు, క్రాంతికుమార్, లింగారెడ్డి, కోడిరెక్క కిరణ్‌కుమార్, అక్రమ్, మనోహర్‌రెడ్డి, క్రాంతిలున్నారు. తదితరులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు, ఆందోళన చెందుతున్న రైతులు

*వేములపల్లి, జనవరి 31:*

ఒరిగిన విద్యుత్ స్తంభాలు, చేతికి అందేలా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు ఏ స్తంభం కిందపడి ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అక్కడి రైతులు పలుమార్లు సంబంధిత లైన్‌మెన్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తూ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోగా పైగా అడిగిన రైతులను మోటార్ కనెక్షన్ కట్ చేస్తాను అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఉమ్మడి వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామ రెవిన్యూ పరిధిలోని పాములపాడు గ్రామానికి చెందిన రైతులు ఆవేదన చెందుతున్నారు. పాములపాడు వెళ్లే మార్గంలో వ్యవసాయ పంట భూములలో ఉన్న స్తంభాలు కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న అధికారులు కన్నెత్తి చూడటం లేదని, విద్యుత్ స్తంభాలు పూర్తిగా ఒరిగిపోవటంతో తీగలు చేతికి అందేలా వేలాడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రైతులు యాసంగి పంటలు వేసిన నేపథ్యంలో మందులు అనేక సార్లు పిచికారి చేస్తూ ఉంటారు. ఈ సమయంలో వేలాడుతున్న తీగలు తగిలి ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న లైన్‌మెన్ అధికారులపై చర్యలు చేపట్టి ఒరిగిన స్తంభాలను వేలాడుతున్న తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు






# దళితుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

*మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవసభలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి, దళిత కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పౌరహక్కుల గురించి సుదీర్ఘంగా వివరించారు. తదుపరి అంగన్‌వాడీ కేంద్రాలను, రేషన్ బియ్యం దుకాణాలను తహసిల్దార్ పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి, మంత్రిప్రగడ శశిధర్‌తోపాటు వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రామాపురం జిపి నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

*మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామపంచాయితీలో నిధులు దుర్వినియోగం జరిగాయని తక్షణమే విచారణ చేపట్టాలని బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కొట్టె సైదేశ్వరరావు, రంగిశెట్టి సైదయ్య, వెంకయ్య, శివంగుల రామనర్సయ్య, చాట్ల ప్రభాకర్, నూకల లక్ష్మీప్రకాశ్, సోమగాని హైమావతి జిల్లా కలెక్టర్‌ను కలిసి వెంటనే విచారణ చేపట్టాలని లిఖితపూర్వకంగా కోరారు.

# రామాపురంలో ప్రమాదం, వ్యక్తి మృతి

*మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురంలో మంగళవారం నూతన కరెంటు స్తంభాలు లేపుతూ నూతన లైన్ లాగుతున్న కార్మికుడు నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన జంపాల కరుణాకర్ ప్రమాదంలో తీవ్రగాయాలపాలయ్యాడు. వెంటనే కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యం అందుతూనే కరుణాకర్ మృతి చెందారు. నూతన లైన్ లాగుతుండగా కరెంటు స్తంభం మీద పడి తీవ్రగాయాలయ్యాయి. మృతునికి భార్య, మూడు సంవత్సరాల కూతురు ఉన్నారు. మృతుని తల్లి సులోచన బుధవారం ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్‌యాదవ్ వివరించారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*తుంగతుర్తి, జనవరి 31 ప్రభాతవార్త:*



తెలంగాణ కాంగ్రెస్ గెలుపులో సోషల్ మీడియా విభాగం కీలకంగా వ్యవహరించిందని, ...ని ప్రధాని చేసే లక్ష్యంగా కాంగ్రెస్ సోషల్ మీడియా పనితీరు ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా గ్రామాల్లోకి సోషల్ మీడియా ద్వారా తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామ కోఆర్డినేటర్లతో సోషల్ మీడియా బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపుకు మరింత బలంగా సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జి భార్గవ్, తెలంగాణ స్టేట్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ దొంగరి గోవర్ధన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, పెద్దబోయిన అజయ్, అక్కినపల్లి నరేష్, ఎండి అబ్దుల్, ఉప్పుల రాంబాబు, ఎస్‌కె.హుస్సేన్, అక్కినపల్లి రాములు, సిద్ధిక్, 9మండలాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

## నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులు

## నీరందని గ్రామాల్లో సర్వే

ప్రభాతవార్త, సూర్యాపేట

ఎండ తీవ్రత పెరుగుతుంది. రాత్రి వేళల్లో చలి వాతావరణం ఉన్నప్పటికీ ఉదయం 10 గంటల తరువాత ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రోజు రోజుకు భూగర్భ నీటి మట్టం తగ్గుతుంది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో ఈ ఏడాది భూగర్భ నీటి మట్టం పెరగలేదు. ఇప్పటికే బోర్లు, బావుల్లో నీటి మట్టం తగ్గింది. వేసవి కాలం ప్రవేశించక ముందే పరిస్థితులు ఈ రకంగా ఉంటే తరువాత ఏంటని ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా కొద్ది భూగర్భ నీటి మట్టం తగ్గితే మార్చి, ఏప్రిల్ నెలల్లో తాగు నీటి సమస్య ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ఎండలు తీవ్రంగానే ఉండనున్నాయి. ఎండ తీవ్రతకు భూగర్భ నీటి మట్టం తగ్గితే బిందెడు నీటి కోసం జనం అల్లాడాల్సిన పరిస్థితులు నెలకొననున్నాయి. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు కూడా పూర్తి స్థాయిలో అందని పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాల్లో నిర్మించిన నీటి ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి. నిర్వహణ లోపం కారణంగా పైప్‌లైన్లు లీకేజి అవడం, నీరు వృధాగా పోవడం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నేపధ్యంలో మిషన భగీరథ నీరు కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు సరఫరా అవుతుందా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. అన్ని కోణాల నుండి పరిస్థితులను గమనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా నివారణలో భాగంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ప్రణాళికలను రూపొందించి అందుకు అనుగుణంగా గ్రామాల్లో నీటి సమస్య నివారించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గానికి కేవలం తాగు నీటి అవసరాల నిమిత్తం కోటి రూపాయలు విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గానికి కేటాయించిన అభివృద్ధి నిధుల నుండి ఈ కోటి రూపాయల నిధులు ఖర్చు చేయనున్నారు. గ్రామాల్లో బోర్ల నిర్మాణంతో పాటు తాగు నీటి సమస్య పరిష్కారానికి నిధులను ఖర్చు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వేసవిలో గ్రామాల్లో కొంత మేరకు నీటి సమస్య పరిష్కారం కానుంది. చెరువులు, కుంటలు కూడా నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. అంతే కాకుండా ఏ ఏ గ్రామాల్లో తాగు నీరు అందడం లేదో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. సంబంధిత శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రణాళికలను రూపొందించనున్నారు. నీరందని గ్రామాల జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి కూడా నీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరు అయ్యేలా రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపేందుకు సిద్ధమవుతుంది. తీరా తాగు నీటి సమస్య మీద పడిన తరువాత ఇబ్బంది పడేదాని కంటే ముందస్తుగానే మేల్కొని నివారణ చర్యలు చేపడితే బాగుంటుందనే అభిప్రాయంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. కేంద్రం నుండి వచ్చే జలజీవన్ మిషన్ నిధులు కూడా మంజూరు చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. మిషన్ భగీరథ సక్రమ నిర్వహణకు పకడ్బందీ చర్యలు కూడా చేపట్టనుంది. ఇప్పటికే చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉన్న నేపధ్యంలో నిర్వహణ లోపాలను అధిగమించి సక్రమ నీటి సరఫరాకు చర్యలు తీసుకోనున్నారు. ఇదిలా ఉండగా నేటితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. ప్రత్యేక అధికారులను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇక గ్రామాల్లో తాగు నీటి సమస్య ఏర్పడితే నిర్వహణ భాద్యత పూర్తిగా గ్రామపంచాయితీలే చూసుకోవాల్సి ఉంటుంది. సర్పంచ్‌ల పదవీ కాలం నేడు ముగియనున్నందున ఇక పూర్తి భాద్యత ప్రత్యేక అధికారులపై పడనుంది. ఇంటింటికి నీరు సరఫరా అయ్యే లా భాద్యతలను మిషన్ భగీరథ అధికారులే తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రాగానే తాగు నీటి నిర్వహణ భాద్యతను తీసుకునేలా కార్యాచరణ ప్రణాళికను సైతం సిద్ధం చేస్తున్నారు. దెబ్బతిన్న పైప్‌లైన్లు, నల్లాల నిర్మాణం గ్రామపంచాయితే చూసుకోవాల్సి ఉంటుంది. నియోజకవర్గానికి కోటి రూపాయలు కేటాయించిన నేపధ్యంలో ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే సాగు నీటి సౌకర్యం లేక వరి పైర్లు ఎండిపోతున్నాయి. బోర్లు, బావుల్లో నీటి మట్టం తగ్గడంతో సాగు చేసిన ఎకరాలకు నీరందక పైర్లు ఎండిపోతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు తెగుళ్లు, మరో వైపు వరి పైర్లలో ఎదుగుదల లేకపోవడంతో పంట దిగుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో మార్పు, తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఈ యాసంగిలో రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం వేసవిలో తాగు నీటి సమస్యను ప్రజలు ఎదుర్కోకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తుంది.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవ ర్యాలీ

మర్రిగూడ, జనవరి 31 ప్రభాతవార్త



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో బేటీ బచావో - బేటీ పడావో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, ఆరోగ్యం, పోషకాహార పంపిణీ, బాలికా విద్య, సామాజిక ఎదుగుదల తదితర అంశాలను గురించి నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల సంరక్షణ కొరకు చేపట్టి అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, సిడిపివో లావణ్యకుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద, పద్మ, ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విమలాదేవి, లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మంచి చేసే వారి వెంట నేనుంటా

మర్రిగూడ, జనవరి 31 ప్రభాతవార్త



సమాజ సేవ ద్వారా విద్య, వైద్యాన్ని అందించాలని, సమాజానికి ఎవరు మంచి చేసినా వారి వెంట తాను ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో ఉనన సమస్యలను పరిష్కరించాలంటూ స్కూల్ విద్యార్థినిలు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలను తొందరలోనే సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని 249 మంది పదవ తరగతి విద్యార్థులకు టెస్ట్ బుక్స్‌ను అందజేశారు. ఈ కారయక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త

ఏబిసిడి వర్గీకరణ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణ ంలోని టౌన్‌హాల్ నందు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గస్థాయి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ము ఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జ సైదులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎమ్మార్ పిఎస్, ఎంఎస్ఎఫ్ కమిటీలను బలో పేతం చేయ డం ద్వారా మాదిగ హక్కులను సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు పందిటి నవీన్‌కుమార్, ఎమ్మార్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపిమాదిగ, మేళ్లచెరువు మండల ఎమ్మార్ పిఎస్ అధ్యక్షులు వీరబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

ప్రభాతవార్త, సూర్యాపేట





సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియెట్ మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 సభ్యులు బుధవారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జానపాటి కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 28 నుండి ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా జవాబు పత్రాల మూల్యాంకనానికి కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. నల్లగొండ వెళ్లి మూల్యాంకనం చేసి రావాలంటే ఇబ్బంది కలుగుతుందన్నారు. అదే విధంగా వృత్తి విద్యాకోర్సుల అధ్యాపకులు కూడా హైద్రాబాద్ వెళ్లి జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారు. దీంతో అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. ఇంటర్ బోర్డు అధికారులకు తెలియపరచి సూర్యాపేటలో మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కర్నాటి శ్రీనివాసులు, సైదులు, జ్యోష్న, శ్రీను, రాజయ్య, వాసు, వీరయ్య, జనార్ధన్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలనా దినోత్సవం

కోదాడ రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 99 మంది విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలను పోషించారు. అదే విధంగా 10 మంది విద్యార్థులు అధికారులు, రాజకీయ నాయకుల పాత్ర పోషించారు. అదే విధంగా మరో 10 మంది విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాత్ర పోషించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రధానోపాధ్యాయుడు సలీం షరీఫ్ అధ్యక్షత వహించగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ లింగయ్య, ఉపాధ్యాయులు పూర్ణచందర్‌రావు, పాండురంగాచారి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, భిక్షం, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్పంచ్‌లు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ అధ్యక్షతన తుర్కపల్లి మండల సర్పంచ్‌ల ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేటితో సర్పంచ్‌ల పదవి ముగుస్తుండడంతో వారిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీడీవో మానే ఉమాదేవి, తహసిల్దార్ దేశనాయక్, ఎంపీవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, ఎంపీటీసీలు బోరెడనఇడ వనజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్‌కుమార్, మోహన్‌బాబు, సర్పంచ్‌లు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెన్నుకూచి



రామ్మోహన్‌శర్మ, నాగారం మహేందర్, రమావత్ మంజుల మహేందర్‌నాయక్, ఇమ్మడి మల్లప్ప, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పీవో నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఫ్రెండ్స్ యూత్

**గుండాల, ప్రభాతవార్త :**



గత 10 రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కైన కోలపెద్ద మల్లయ్యగౌడ్ మరణించారు. వారి కుటుంబానికి దాతల సహాయంతో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ రూ.12వేల ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబాన్ని అక్కున చేర్చుకోవడానికి ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగారం నరసింహ, పేరం నాగరాజు, సంగి బాలరాజు, పిల్లలమర్రి బుచ్చిరాములు, కొల మహేష్, చొప్పరి నవీన్, మొరిగాల పెద్దబాలయ్య, బాలనర్సయ్య, మల్లేష్, కోల లక్ష్మయ్య, రాములు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూలపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటమ్మ మరణించడంతో కుటుంబానికి పూలపల్లి ట్రస్ట్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని పూలపల్లి ట్రస్ట్ వ్యవస్థాపకుడు పూలపల్లి రాధాకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో చిక్కుడు ఆంజనేయులు, నారం పెద్దలు, పర్వతం లక్ష్మయ్య, మెరుగు కృష్ణ, రజనాల కృష్ణ, పూలపల్లి నర్సింలు, ఉద్దమర్రి మహేష్, సాధబోయిన ఆంజనేయులు, నారం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బసంతాపురంలో కాలిపోయిన గుడిసెను పరిశీలించిన బీజేపీ నాయకులు

**రాజాపేట, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయిన వడ్లకొండ రాజు నివాస గృహాన్ని బీజేపీ శ్రేణులు పరిశీలించారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి వివరాలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, రాజాపేట మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, శంకర్, బీరప్ప, శ్రీనివాస్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## రాజాపేట మండల ఫిషర్‌మెన్ అధ్యక్షుడిగా రాపాక తిరుపతి

**రాజాపేట, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సొసైటీ అయిన తెలంగాణ ప్రదేశ్ ఫిషర్ మెన్ కాంగ్రెస్ పార్టీ మండల చైర్మన్‌గా రాజాపేట మండల బసంతాపురం గ్రామానికి చెందిన రాపాక తిరుపతి నియమితులయ్యారు. బుధవారం ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. వైస్ చైర్మన్‌గా నమిల గ్రామానికి చెందిన బోయిని తిరుపతిని నియమించగా ఆయన కూడా నియామక పత్రాన్ని అందుకున్నాడు. జిల్లా చైర్మన్ సామల ధర్మరాజు ముదిరాజ్, వైస్ చైర్మన్ జానకిరామ్‌లు నియమించగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల ఆశీసులతో రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్‌ల సూచనల మేరకు నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్యతో పాటు పలువురు అభినందించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్‌గౌడ్, రాజాపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంజ నరేష్, పిట్టల జయరాములు, గౌర బక్కులు, ఇతర రాజాపేట మండల నాయకులు చైర్మన్ రేపాక తిరుపతి, వైస్ చైర్మన్ బోయిని తిరుపతిలను సత్కరించి అభినందించారు. నమ్మకంతో తనకు ఇచ్చిన పదవులకు చైర్మన్, వైస్ చైర్మన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలి

**రాజాపేట, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడిన, వ్యవహరించిన తీరు జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని ఆహ్వానించడం పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలని మదర్‌డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రెచ్చగొట్టే విధానాలను మానుకోవాలని ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టి సారించాలన్నారు.

## లక్ష్మక్కపల్లిలో పాలకవర్గానికి సన్మానం

**రాజాపేట, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఇంజ లక్ష్మి లక్ష్మయ్య ఉపసర్పంచ్ పుప్పాల సిద్దులతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. నేటితో వారి పదవి కాలం ముగియడంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూడిద కవిత, వేముల సంపత్‌రెడ్డి, ఇంజబాల్ నరసయ్య, ఇండ్ల అలివేలు, ఇంజ నర్సమ్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త



## అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేశా

**దుబ్బతండా(మిర్యాలగూడరూరల్), జనవరి 31 ప్రభాతవార్త**



సర్పంచుల పదవీకాలం ఈ నెలాఖరితో ముగిస్తున్నందున మిర్యాలగూడ మండలం దుబ్బతండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాలోతు అంజమ్మ, ఉపసర్పంచ్ మురళి, వార్డు సభ్యులను ఎంపిటిసి సుజాతబాలునాయక్ అధ్వర్యంలో బుధవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమకు అవకాశం ఉన్న మేరకు గ్రామపంచాయతీ ప్రజలు, స్థానిక అధికారుల సహకారంతో ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పందిరి సుచరిత, వార్డు సభ్యులు శారద, రమేష్, సైదా, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చింతపల్లి(మిర్యాలగూడరూరల్),జనవరి 31 ప్రభాతవార్త**



అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం హేయమైన చర్యని సర్పంచ్ భాణావత్ లలితాసక్రునాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక మిర్యాలగూడ డిఎస్‌పి కార్యాలయలోని డిఎస్‌పి పి.వెంకటగిరికి, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం జరిగిన మంగళవారం అర్ధరాత్రి అధికార పార్టీకి చెందిన కొందరు దుండగులు శిలాఫకాన్ని ధ్వంసం చేశారని, నిందితులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘనటలు పునరావృత్తం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

## నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి

**మిర్యాలగూడ క్రైం, జనవరి 31 ప్రభాతవార్త**

పాత కక్షల నేపథ్యంలో బాలుడిని అపహరించిన నిందితుడికి శిక్షను ఖరారు చేస్తూ బుధవారం మిర్యాలగూడ మున్సిఫ్‌కోర్టు ఇంచార్జి, రెండవ జిల్లా అదనపు న్యాయమూర్తి స్వర్ణలత తీర్పును వెలువరించారు. వివరాల్లోకి వెళితే దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన రాసమల్ల మేరీ, నాగేంద్రబాబు దంపతులకు, అదే గ్రామానికి చెందిన నిందితుడు వినోద్‌కుమార్‌ల మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది జూన్ 9న తెల్లవారుజామున మేరీ కుమారుడు అక్షయ్‌ను నిందితుడు వినోద్‌కుమార్ అపహరించకపోయాడు. అదే రోజు బాధితులు వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా నేరం రుజువు కావడంతో బుధవారం నిందితుడు వినోద్‌కుమార్‌కు ఏడాది సాధారణ జైలు శిక్ష,రూ.500ల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల అదనంగా జైలు శిక్ష ఖరారు చేస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. ఈ కేసులో సరైన సాక్షాదారాలు కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ జానకిరాములు చొరవ చూపారు.

# పౌరహక్కులపై ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

## -దాసరి తిరుమలేష్

మోత్కూర్ ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆదేశానుసారం మోత్కూర్ మండల కేంద్రంలోని రాగిబావి గ్రామంలో మోత్కూర్ గిర్దావార్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ హాజరై, మాట్లాడుతూ.. జాతి, మత, కుల, లింగ బేధ సముదాయము పౌర హక్కుల చట్టాల ద్వారా ఏర్పడిన హక్కుల చట్టం దృష్టిలో అందరూ సామానులేనని పౌరహక్కులపై ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని గ్రామస్తులు తెలియజేసిన పలు సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతుగా కృషి చేస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల ప్రజా పరిషత్ అధికారి పోరెడ్డి మనోహర్ రెడ్డి, మోత్కూర్ ఏఎస్ఐ ప్రభాకర్ నాయకుడు, సాంఘీక సంక్షేమ శాఖ బాలికల ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రసన్న, ఉపసర్పంచ్



యాదిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్ స్వప్న, లైన్ మ్యాన్ సురేష్, కానిస్టేబుల్ హుస్సేన్, రంపక రాములు, రంపక కరుణాకర్, ఉపేందర్ స్వామి, రవి, యాదయ్య, ఎల్లాయ్య, పాపయ్య, కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.

# 'సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు

నూతనకల్,31జనవరి, ప్రభాతవార్త:

సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారికి మండల పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం బుధవారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులను శాలువాతో సన్మానించి ,మెమొంటోలను అందజేశారు. ఐదు సంవత్సరాల కాలంలో అధికారులు,ప్రజా ప్రతినిధులకు మద్య ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తు చేసుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందాల దామోదర్‌రెడ్డి,సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు చూడి లింగారెడ్డి, ఎంపిడిఓ ఇందిరా, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు,మండల విద్యాధికారి అశ్రిత, ఏఈ లావణ్య, ఎపివో శ్రీరాములు, స్థానిక సర్పంచ్ తీగల కరుణ గిరిధర్‌రెడివ్వ, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కనకటి సునీత వెంకన్న, కొచ్చర్ల బాబు, గుర్రం



సత్యనారాయణ, మరాటి రామస్వామి, శంకర్ నాయక్‌చ బొల్లేపల్లి అశోక్, బదావత్ సావిత్రి చక్రధర్, కొంపెల్లి రామ్‌రెడ్డి, ఎంపిటిసిలు గాడుదుల రజిత లింగరాజు, చురకంటి జానమ్మ, పంచాయతీ కార్యదర్శులు ,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్దతులపై రైతులకు శిక్షణ

డిండి,జనవరి 31,ప్రభాతవార్త



ఆధునిక వ్యవసాయ పద్దతులపై బుధవారం మండలంలోని ఎర్రగుంటపల్లిలో కృషి విజ్ఞానకేంద్రం కంపాసాగర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా అధిక సాంద్రత పద్ధతి లో పత్తి సాగు విధానంపై కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. శ్రీనివాస రావు శిక్షణను ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానం, పెరుగుదల హార్మోన్ ల పిచికారీ, పెట్టుబడి నికర ఆదాయల గురించి వివరించారు. శాస్త్రవేత్త చంద్రశేఖర్ ఎరువుల వినియోగం, పత్తి కర్రను నెలలో కలియదున్నడం వల్ల కలిగే ఉపయోగల గురించి, మండల వ్యవసాయంధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ పత్తి పంట తర్వాత అపారల సాగు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. నూజివీడు,రాశి, క్రిస్టల్ కంపెనీలా ప్రతినిధులు అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుకు అనువైన రకాలు మరియు వాటి వివరాలను తెలియజేశారు. ఈకార్యక్రమం ో గ్రామ సర్పంచ్ రాణి, రైతులు మురళి,విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దయ్య ఇతర గ్రామ రైతులు, యంగ్ ప్రొఫెషనల్స్ చక్రవర్తి, వీరభద్రుడు పాల్గొన్నారు.

# డిండిలో ముగిసిన సంతవేలంపాట

డిండి,జనవరి 31,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామపంచాయతీ వద్ద బుధవారం రోజున ఏర్పాటు చేసిన పశువుల గొర్రెల మేకల సంత వేలం పాటలో 21 మంది వేలం పాటలో పాల్గొన్నారు. వేలం పాట గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న ఎంపీ ఓ అబ్రహం పంచాయితీ కార్యదర్శి జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు వేలంపాట 6లక్షలకు దూదిమెట్ల వెంకటేష్ దక్కించుకున్నారు. డిపాజిట్ 5000 రూపాయలు చెల్లించిన మిగతా 20 మంది వాళ్ళ యొక్క డిపాజిట్ తీసుకొనగలరని వేలంపాట దక్కించుకున్న వారు బుధవారం రోజున సాయంత్రం ఐదు గంటల వరకు 25% అమౌంట్ చెల్లించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి జంగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు ఎటి రాధిక కృష్ణ వెంకటయ్య, యాదగిరి, గుర్రం రాములు, బొల్లె శైలేష్,ఏటి కృష్ణ గుర్రం సురేష్, వార్డ్ మెంబర్లు జయవర్ధన్,గడ్డమీసాయి, నిరంజన్,శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన టెండ్ల ప్రక్రియ

నార్కట్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో 01.02.2024 నుండి 31.02.2025 వరకు గట్టు క్రింద దుకాణాల సముదాయానికి కిరాయి హక్కుల కొరకు, వివిధ హక్కుల కొరకు నిర్వహించిన టెండర్ ప్రక్రియ ముగిసినది.గత సంవత్సరం కన్నా ఈ సారి ఆలయానికి వీటి ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.గట్టుక్రింద షాపు నెం.1 రూ.7,60,000/- కె.రవి.చౌటుప్పల్ (గత సం॥రూ.1,41,000/-), షాపు నెం 4 రూ.21,50,000/- బాబు రావు ( గత సం॥1,65,000/-), షాపు నెం.2 రూ.3,03,005/- బి.లింగస్వామి (గత సం॥1,60,000/-) , షాపు నెం 3 రూ.2,46,007/- బి.అండాలు ( గత సం॥రూ.1,05,000/-), వడిబియ్యం సేకరించుకునే హక్కు రూ.15,10,000/- ఎమ్.నర్సింహ్మా (గత సం॥ రూ.9,55,555/-) లకు పాటదారులు హెచ్చుపాడి దక్కించుకున్నారు.కాగా కూరగాయలు సప్లయి చేయు హక్కు కొరకు సరైన పాటదారులు లేనందున వాయిదా పడినది.కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మి, టెండరుదారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులకు జాయింట్ చెక్ పవర్

నార్కట్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త

నేటితో పదవి కాలం పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ఉండడానికి ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులు మరయిఉ కార్యదర్శులు పాలనా వ్యవహారాలకు చూసుకుంటున్నందున వారికి జాయింట్ చెక్ పవర్ ఇవ్వడం హర్సణీయమని అన్నారు.




# విద్యార్థులకు ప్లేట్లు బహుకరణ

ఆత్మకూర్.31జనవరి,ప్రభాతవార్త:



గ్రామానికి చెందిన బైరెడ్డి పోతన్ రెడ్డి కుమారుడు బైరెడ్డి విహన్‌రెడ్డి మొదటి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆత్మకూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడీ సెంటర్‌లో విద్యార్థులకు ప్లేట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ సందర్భాన్ని బట్టి తమకు తోచిన విదంగా గ్రామంలో సహాయ సహకాలలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు నాగలక్ష్మి, ఉపాద్యాయులు సంతోష్‌కుమార్, వనజ, ప్రభాకర్,యాదగిరి, గౌసియా, బైరెడ్వఇడ వెంకట్‌రెడ్డి, చందా కృష్ణమూర్తి,పందిరి మాధవరెడ్డి, గుండ్ల లింగయనయ, అబ్బగాని మధు, గుణగంటి వెంకన్న, కారింగుల లింగయ్య, కప్పల మధు, జంపాల వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు సన్మానం

ఆత్మకూర్.31జనవరి,ప్రభాతవార్త:



మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదేళ్లుగా పదవిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల పదవీకాలం నేటితో ముగియనున్నందున వారికి బుధవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఒపిపి మరల స్వర్ణలత చంద్రారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల ఆత్మకూర్ మండలంలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపించిన సర్పంచ్‌ల సేవలు అమోఘమని అన్నారు. సర్పంచులు భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది, ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మల్బూర్ నాయక్, ఎపివో సంజీవయ్య, సూపరిండెంట్ దాయకర్‌రెడ్డి, అధికారులు , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైకు అభినందనలు

నార్కట్‌పల్లి, జనవరి 31 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అంతిరెడ్డి ని శ్రీ రామలింగేశ్వర స్వామి ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలుసకుని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిజాయితీగా పని చేసినంతవరకు చట్టం అందరికీ అండగా ఉంటుందని అన్నారు.



# రూ.4 లక్షలతో డ్రైనేజీ, సిసిరోడ్డు పనులు ప్రారంభం

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 31 ప్రభాతవార్త*

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపి నిధులు, మున్సిపాల్టీ నిధుల నుండి మొత్తం రూ.4 లక్షలతో 18వ వార్డునుండి 19వ వార్డు వరకు సిసిరోడ్డు, డ్రైనేజీ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం తోపాటు పట్టణంలో రోడ్లు, మంచినీటి బోర్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుల వ్యవసాయానికి సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగి అభి వృద్ధిలో ముందుకు సాగడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సైదా, గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, వల్లపుదాసు ఎల్లమ్మ, వెంకటేశ్వర్లు, బోజోతు రమ్య, కప్పల వీరస్వామి, పొనుగుపాటి సత్యమయ్య, సైదమ్మ, ఉపేంద్ర, కాంట్రాక్టర్ వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## ఒకరు కారు దిగగా... మరొకరు సైకిల్ దిగారు..

**- నియోజకవర్గంలో కొనసాగుతున్న కాంగ్రెస్ వలసలు**

**- ఖాళీ అవుతున్న బిఆర్ఎస్**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ జడ్‌పిటిసి చావా కిరణ్మయి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్ నివాసంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ గూటికి చేరారు. అలాగే మండలంలోని శ్రీనివాసపురంకు చెందిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు చావా వీరభద్రరావు గులాబి పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇరువురికి కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

*నేరేడుచర్లటౌన్ జనవరి 31 ప్రభాతవార్త*



నేరాలు, దొంగతనాల నివారణకు గ్రామాలలో, పట్టణాలలో సిసి కెమెరాలు ఏర్పాటుకు దాతలు సహకరించాలని నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు, దొంగతనాలు తగ్గుతాయనా న్నారు. ఒక్క కెమెరా 100మంది పోలీసులతో సమానం అన్నారు. దొంగతనాలు జరిగిన సమయంలో ఆ గ్రామంలో సిసి కెమెరాలు ఉంటే వెంటనే వారిని గుర్తించి పట్టుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నేరేడుచర్ల పట్టణంతోపాటు దిర్సించర్ల, చిల్లేపల్లి, పెంచికల్‌దిన్న, కల్లూరు ఎక్స్‌రోడ్డు వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు రూ.40వేలల్లో 5 కెమెరాలు అమర్చుకోవచ్చని, గ్రామస్థులందరు ఐక్యంగా ఎవరికి చేతనైనంత వారు విరాళాలు సమర్పించి అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

*నేరేడుచర్లటౌన్ జనవరి 31 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు ఉత్తమ్ కమీషనర్‌గా ఎంపికైన సందర్భంగా బుధవారం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు, వాస పల్లయ్య, నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నియోజకవర్గ కోశాధికారి వాస కరుణాకర్, మహిళ నాయకురాలు వేమునూరు పావని, పిఒడబ్ల్యు మండల నాయకురాళ్లు చందబోయిన లక్ష్మి, సిరికొండ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా పాడిగేదెల పెంపకం పట్ల శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త*

స్థానిక పశువైద్యశాల ఆవరణలో బుధవారం మై హోంఇండస్ట్రీయస్ మహసిమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా పశువైద్యశిబిరం ప్రారంభసభలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ దామెర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులంతా పాడిగేదెలను ఎక్కువ సంఖ్యలో పెంచాలని, పాడిగేదెల పట్ల శ్రద్ధ చూపాలని, పాల ఉత్పత్తులను పెంచాలని, పాడిగేదెల వల్ల ప్రతినిత్యం ఆదాయం పొందాలని కోరారు. ఈ శిబిరంలో 250 గేదెలకు, 7,600 గొర్రెలు, మేకలకు, 1200 వివిధ రకాల పశువులకు, కోళ్లకు ఉచితవైద్యం, ఉచితమందులు, ఉచితటీకాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మై హోంఅధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరా వు, జగన్నాధరావు, సిద్ధం వెంకటరత్నం, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, మండల పశువైద్యఅధికారి డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి తోపాటు పశువైద్యశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## ఆటోను అడ్డగించి నగదు దోచుకెళ్లిన దోపిడి దొంగలు

**- రూ.15వేల నగదు, 6 గ్రాముల బంగారం అపహరణ**

*నేరేడుచర్లటౌన్ జనవరి 31 ప్రభాతవార్త*

కూరగాయలు తీసుకురావడానికి వెళుతున్న ఆటోను దోపిడి దొంగలు అడ్డగించి నగదు దోచుకుపోయిన సంఘటన నేరేడుచర్ల మండలంలో ఆలస్యంగా వెలుగులోకివచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన బెండు వీరబాబు తన సొంత ఆటోలో మిర్యాలగూడ మార్కెట్‌కువెళ్లి కూరగాయలు కొనుగోలుచేసి వచ్చి తన భార్యతో కలిసి చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 29న సోమవా రం తెల్లవారుజామున 3 గం.లకు కూరగాయల కొనుగోలుకోసం ఆటోలో పెంచికల్‌దిన్న నుండి మిర్యాలగూడకు బయలుదేరాడు. మార్గమధ్యలో కలవలదిన్న దాటిన తరా్వత కొంతమంది దోపిడి దొంగలు ఆటోను అడ్డుకొని వారి దగ్గర ఉన్న ఆయుధాలతో బెదిరించి కూరగాయల కొనుగోలు కోసం తీసుకువెళుతున్న రూ.15వేల నగదు, చేతికి ఉన్న 6 గ్రాముల బంగారపు ఉంగరాన్ని దోచుకెళ్లారు. తిరగి వీరబాబు పెంచికల్‌దిన్నకు వచ్చి బంధువులతో కలిసి నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యా దు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దోపిడి దొంగలకోసం దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ప్రస్తుతం దోపిడి జరిగిన మార్గంలోని తెలగరామయ్యగూడెంలో మహిళనుహత్య చేసి బంగారు ఆభరణాలు దోచుకువెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెపారు.ఆ సంఘటన మరువక ముందే ఈ సంఘటన చోటు చేసుకోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## రైతులంతా పాడిగేదెల పెంపకం పట్ల శ్రద్ధ చూపాలి

**- జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసరావు**

*మేళ్లచెరువు జనవరి 31 ప్రభాతవార్త*





స్థానిక పశువైద్యశాల ఆవరణలో బుధవారం మై హోంఇండస్ట్రీయస్ మహసిమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా పశువైద్యశిబిరం ప్రారంభసభలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ దామెర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులంతా పాడిగేదెలను ఎక్కువ సంఖ్యలో పెంచాలని, పాడిగేదెల పట్ల శ్రద్ధ చూపాలని, పాల ఉత్పత్తులను పెంచాలని, పాడిగేదెల వల్ల ప్రతినిత్యం ఆదాయం పొందాలని కోరారు. ఈ శిబిరంలో 250 గేదెలకు, 7,600 గొర్రెలు, మేకలకు, 1200 వివిధ రకాల పశువులకు, కోళ్లకు ఉచితవైద్యం, ఉచితమందులు, ఉచితటీకాలు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మై హోంఅధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరా వు, జగన్నాధరావు, సిద్ధం వెంకటరత్నం, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, మండల పశువైద్యఅధికారి డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి తోపాటు పశువైద్యశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## నందిగామ ప్రసాద్ సంస్మరణ సభకు

**హాజరైన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని మాధవరాయినిగూడెంకు చెందిన నందిగామ ప్రసాద్ సంస్మరణ సభ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ హాజరై నందిగామ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ నందిగామ ప్రతాప్, బిఎస్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కొండా భీమయ్యగౌడ్, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ్‌క్విన్, రవికుమార్, పెద్దపంగ ఉపేందర్, కొండమీది నర్సింహారావు, జీలకర్ర రామస్వామి, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, సురేష్‌బాబుతదితరులు పా ల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 31 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయాన్ని బుధవారం సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గపరిధిలోని చింతలపాలెం మండలం నెమలిపురి గ్రామ ప్రజలకు ఇండ్ల పట్టాలు, 230, 190 సర్వేనెం.బాధితులకు డబ్బులు చెల్లించాలని నెమలిపురి గ్రామానికి చెందిన చింతారెడ్డి వెంకటరెడ్డి అదనపు కలెక్టర్‌ను కోరారు. బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన అన్నారు.



# ఘనంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి

**వలిగొండ, ప్రభాతవార్త :**

ప్రజాగాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ 75వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ .. గద్దర్ పాటలతో యువత ఆకర్షితులై తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, గద్దర్ కళ కళాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి, బీసీ సంఘం సాయిని యాదగిరి, కొత్త రాంచందర్, ఆకుల వెంకటేశం, చిలుగూరి సత్తిరెడ్డి, కొండూరు సత్తయ్య, గోద అచ్చయ్య, పొలెపాక సత్యనారాయణ,లోతుకుంట



సర్పంచ్ రాచకొండ బుచ్చయ్య, కందుల అంజయ్య, పొలెపాక భిక్షపతి, రాపోలు పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ, ప్రభాతవార్త :**



వలిగొండ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పీ.మహేందర్‌లాల్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎస్సైను కలిసిన వారిలో బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, బోడిగ రాజులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. శాంతి భద్రతల కట్టడిలో నూతన ఎస్సై పీ.మహేందర్‌లాల్ సఫలం అయ్యి మండల వాసుల మన్ననలు పొందుతారని ఆకాంక్షించారు.

## సర్పంచ్‌కు సన్మానం

**మోతె,31జనవరి, ప్రభాతవార్త:**



సర్పంచుల పదవీకాలం ముగియడంతో బుధవారం మండల కేంద్రంలో వార్డు మెంబర్లు,సర్పంచ్‌ను సన్మానించారు. 5సంవత్సరాల కాలంలో గ్రామాభివృద్ధికి సహకరించిన అధికారులకు, గ్రామ ప్రజలకు ,ప్రజా ప్రతినిధులకు ,వార్డు మెంబర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ వార్డు మెంబర్లు, గ్రామ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు అలివేల నారాయణరెడ్డి ,కార్యదర్శి కల్పన, వార్డు మెంబర్లు, గ్రామ కార్మికులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశం

**మోతె,31జనవరి, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో పార్టీ అధ్యక్షుడు కీసన సంతోష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని, వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణమండల కోఆప్షన్ సభ్యులు జమాల్, ఉప సర్పంచ్ మధు, వార్డు మెంబర్లు జలంధర్‌రెడ్డి, గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పర సతీష్‌బాబు, పురుషోత్తంబాబు,గ్రామ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

**త్రిపురారం,31జనవరి, ప్రభాతవార్త:**



సమాజంలో ఆర్థిక ,సామాజిక అసమానతలు తొలగించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎస్ఐ కైగూరి వీర శేఖర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో కులవివక్ష పోరాట సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి దైద శ్రీనుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షత కొరకు మహనీయులు, సామాజిక తత్వవేత్తల స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కన్వీనర్ బైరం రవి, సంఘం మండల కార్యదర్శి మేకల వెంకన్న , మీసాల సతీష్,సిఐటియు మండల కార్యదర్శి నర్సిరెడ్డి, సైదయ్య,వెంకటయ్య, బాలస్వామి, హరికుమార్ ,గిరీష్,తదితరులు ఉన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్ల కొరత నివారించాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



వంట గ్యాస్ సిలిండర్ల కొరత నివారించాలని కోరుతూ సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోత్కూర్ తహసిల్దార్ రాంప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి మాట్లాడుతూ.. గత నెల రోజులుగా వంట గ్యాస్ సిలిండర్ల కొరతతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాల నుండి వచ్చి ఉదయం నుండి రాత్రి వరకు పడిగాపులు పడుతున్న, దొరకడం లేదని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. డెలివరీ చార్జిలు కూడ నిబంధనలు పట్టించుకోకుండా, ఇష్టం వచ్చిన రీతిగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పై సమస్యలను తక్షణం పరిష్కరించాలని, లేనియెడల వినియోగదారులతో గోదాం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్స, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, కొంపల్లి ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నేతలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టం నవీన్, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భార్గవ్ విచ్చేశారు. వీరికి మోత్కూర్ మండల కోఆర్డినేటర్ బందెల రవి, పాలోజు శేఖరా చారి, నోముల రమేష్, లోతుకుంట శ్రీశైలం, వడ్డేపలిలన స్వామి, పరైపాటి పరమేష్, సందీప్ తదితరులు ఘనస్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.

## బాధిత కుటుంబానికి పరమేష్ సాయం

**రాజాపేట, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో గుడిసె కాలిపోయిన వడ్లకొండ రాజు కుటుంబానికి సామాజిక వేత్త బేగంపేట గ్రామానికి చెందిన జిల్లా పరమేష్ రూ.5వేల ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఫోన్‌లో పరామర్శించారు. మానసిక ధైర్యాన్ని అందించారు.

## నర్సాపూర్ గ్రామపాలక వర్గం అభినందన వీడ్కోలు అభినందన సభ

**రాజాపేట, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు అభినందన సభ బుధవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. సర్పంచ్ నాగిర్తి గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులను అభినందిస్తూ పాల్గొన్న పలువురు మాట్లాడారు. అనంతరం శాలువా, పూలమాలలు, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, గాంది బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎమ్మా భాస్కర్, ఉపసర్పంచ్ ఇరిటపు రామ్‌రెడ్డి, నర్సాపూర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, వార్డు మెంబర్స్, రామిడి మహిపాల్‌రెడ్డి, బొంగోని కర్ణాకర్, ఎలామ్లా పద్మ, తుమ్మ రేణుక, నీల భవాని, ఎర్ర మల్లేశం, దుబ్బసి నిర్మల, కారోబార్ రవికుమార్, మీసాల జగన్, అంగన్‌వాడీ టీచర్ పెంటమ్మ, ఆశావర్కర్ మరియా, ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రం, ఎడ్ల రాములు, లక్ష్మన్, దుబ్బసి యాదగిరి, నరపాక నర్సమ్మ, దుబ్బసి లక్ష్మి, ఎల్లమ్మ, నీల యాదయ్య, గద్ద సోమరాజా, తుమ్మ యాదయ్య, పూసలి కిష్టయ్య, దుబ్బసి శ్యామలీల, ఎడ్ల మల్లేశం, మీసాల యాదగిరి, ఎనమైన ఎల్లశం, నవీన్, దబ్బసి శ్రీను, గణేష్, బాను, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పదవీ వీడుకోలు సమావేశం

**వలిగొండ, ప్రభాతవార్త :**



సర్పంచ్ల పదవి కాలం ముగియడంతో బుధవారం ఎంపీపీ నూతి రమేష్‌రాజ్ అధ్యక్షతన పదవి వీడుకోలు సన్మాన కార్యక్రమం స్థానిక రైతు వేదికలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ .. ఎన్నో లాభనష్టాలు ఒడిదుడుకులు ఎదుర్కొని అభివృద్ధి పనులు చేసి ప్రజలకు సేవ చేయడం జరిగిందని, ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించామని అన్నారు. అనంతరం మండలంలోని 37 గ్రామపంచాయతీల సర్పంచ్‌లను పూలమాలలు, శాలువాలతో, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిలార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీవో కేదారేశ్వర్, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ చాతరాజు, ఉమబాల నర్సింహా, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధకారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మిఠాయి బండారు ప్రారంభించిన పైళ్ల సోమిరెడ్డి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బాలాజీ మిఠాయి బండార్ షాప్ రిబ్బన్ కట్ చేసి జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, యాదాద్రి భువనగిరి రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహా రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం షాప్ యజమానులు ప్రేమ్ చౌదరి, లోకేష్ చౌదరిలు వారి సాంప్రదాయ ఆచారాలతో శాల్వాతో పగడీలతో పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డిలని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చెంచుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ చెంచు సమూహాలను ప్రధాన స్రవంతి లోకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం-జన్‌మన్) కార్యక్రమం కింద ఆయా శాఖలు జిల్లాలో 4 మండలంలలో 8 చెంచు హ్యాబి టేషన్‌లలో చేపట్టే కార్యక్రమాలు సమీక్షించారు.కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖతోపాటు 8అనుబంధ లైన్ మంత్రిత్వ శాఖలు ఈ కార్యక్రమాలు అమలు చేస్తాయని ఆయన వివరించారు. ఈపథకం ఆర్థిక సంవత్సరం 2023-24 నుండి 2025-26వరకు అమలు చేయబడుతుందన్నారు. 11 కీలకమైన అంశాలపై దృష్టి సారించి మొత్తం రూ.24,104 కోట్ల రూపాయల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయింపు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరిసాగర్,చందంపేట,గుండ్లపల్లి, నేరేడుగోమ్ము మండలాల పరిధిలోని నెల్లికల్,చిత్రియాల,గోనబోయినపల్లె,కంబాలపల్లి,రేకుల వలయం, పొగిళ్ల, తిమ్మాపూర్,గన్నేరులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చెంచు జనాభాకు ఈ సంక్షేమ కార్యక్రమాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈపథకం కింద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 281 కుటుంబాలకు ఉపాధిహామీ జాబ్ కార్డులు వెంటనే అందచేయాలని,స్వయం సహాయక గ్రూప్‌ల ద్వారా వారి జీవనోపాదులకు రుణం మంజూరు చేయాలని ఆదేశించారు.ఎంపిడి ఓలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ ద్వారా అన్ని గృహాలకు నల్లాల ద్వారా మంచి నీటి సదుపాయం కల్పించాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు.ఇందుకు ఇంట్రా ద్వారా పైపులైన్, ఓహెచ్.ఎస్ఆర్ నిర్మాణం ప్రతి పాదనలు పంపాలని ఆదేశించారు.విద్యాశాఖ ద్వారా బడిఈడు పిల్లలు బడిలో చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలలలో టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా పేద చెంచులకు అంత్యోదయ కార్డులు అందచేయాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 11 అంగన్ వాడి లు పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కౌమార దశ బాలికలకు రుతు సంబంధిత సమస్యల పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని,శానిటరీ నాప్కిన్స్ వంపిణీ చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడి భవనాలు నిర్మాణంకు ప్రతి పాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు కూడా నిర్మాణం చేయాలని ఆదేశించారు. డ్రైయిన్ల నిర్మాణం గ్రామాల వారీగా ప్రతి పాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.పశు సంవర్ధకశాఖ ద్వారా వారికి అవసరమైన మేకలు,పౌల్ట్రీ యూనిట్ లు మంజూరు చేయాలని ఆదేశించారు.వైద్యశాఖ ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ ద్వారా అన్ని కుటుంబాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.ఉద్యానశాఖ ద్వారా సెరి కల్చర్ కు సర్వే చేయాలన్నారు. పివిటిజీల అధీనంలో ఉన్న భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఆర్డీఓలు రాములు( దేవరకొండ),చెన్నయ్య(మిర్యాలగూడ) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ సుందరీకరణే లక్ష్యం..

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




నకిరేకల్,జనవరి 31,ప్రభాతవార్త : నకిరేకల్ పట్టణాన్ని మరింత సుందరీకరణే తమ లక్ష్యమని, అందుకోసం ఎన్ని నిధులైన వెనుకాడేది లేదని.. నాణ్యతలో ఏమాత్రం రాజీపడమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణం దిన దినాభివృద్ధి చెందుతున్న తరుణంలో అందుకు తగిన విధంగా పట్టణాన్ని రూపొందించు కోవడంలో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులూ రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణాన్ని మరింత సుందర పట్టణంగా తీర్చిదిద్దుకుని భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం సాధ్యమవుతుందన్నారు. బుధవారం పట్టణంలోని శకుంతల ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మాస్టర్ ప్లాన్ పునర్విభజన సమావేశానికి హాజరై మాట్లాడారు. గతంలో ఉన్న పాలకులు, పట్టించుకోకపోవడం వల్లనే పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయన్నారు. ప్రజలు వీటిని గుర్తించాలన్నారు. ఇప్పటికైనా మన మాస్టర్ ప్లాన్ ను సరిచేసుకొని భవిష్యత్తు తరాలకు సుందరమైన పట్టణాన్ని అందించుకుందామన్నారు. వివిధ సమస్యలపై ప్రముఖుల నుండి వచ్చిన సలహాలను స్వీకరించి ప్రతి సమస్య ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పలవురు కౌన్సిలర్లు, పట్టణ ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధపార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

పెన్‌పహాడ్,31జనవరి, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ ఎస్సీ.ఎల్‌బి ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.



విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించుటకు పాఠశాలలోని ఆరోప్లాంట్‌కు 50వేల రూపాయలను మంజూరు చేశారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటి హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో బాణాల శ్రీనివాస్, ఎంపివో నరేష్, ఎపివో రవి, ఏపిఎం అజయ్ కుమార్, ఈసి ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి శివ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడొద్దు



ప్రభాతవార్త, సూర్యాపేట

బీబీగూడెంలోని అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అంగన్‌వాడీ సెంటర్‌లోని పిల్లల వివరాలను, వారికి అందిస్తున్న పౌష్టికాహారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతిలో టీచర్ శకుంతల బోర్డుపై రాసిన తెలుగు సరళ పదాలను విద్యార్థి జి. నికేత్‌తో చదివి పిల్లలను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో విద్యనందిస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, విధిగా పిల్లల బరువు, ఎత్తు చూడాలని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రంగారావు, టీచర్ శకుంతల, ఆర్‌పి బీబీ, సూపర్‌వైజర్ ఏంజలినా, టీచర్ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నూతన ఎస్ఐగా ఏడుకొండల్

తుంగతుర్తి, జనవరి 31

ప్రభాతవార్త:



తుంగతుర్తి నూతన ఎస్ఐగా బి.ఏడుకొండల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజలు తమకు సహకరించాలని కోరారు. ఎస్ఐ ఏడుకొండల్‌కు విలేకర్లు రాము, ఒరుగంటి శ్రీనివాస్, పుసపెల్లి యాదగిరి, సురేష్, కేదరిలు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మకూర్ ఎస్‌గా వై.సైదులు

ఆత్మకూర్.31జనవరి,ప్రభాతవార్త:



ఆత్మకూర్ నూతన ఎస్ఐగా వై.సైదులు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన వెంకటరెడ్డి సూర్యాపేట జిల్లా వీఆర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో నాగారంలో విధులు నిర్వర్తించిన సైదులును నియమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి

## ..ఇన్చార్జ్ ఆర్డీవో కృష్ణయ్య

ఆత్మకూర్,31జనవరి, ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఇన్చార్జ్ ఆర్‌డివో కృష్ణయ్య, అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇస్లాపురం అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పల్లె ప్రకృతివనం, వన నర్సరీలోని మొక్కలను , నిమికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో హాజరు పట్టికను ,రేషన్ షాపుల రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ అంజయ్య, తదితరులు ఉన్నారు.

